RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 | సంచిక : 336 | మంగళవారం | 08 - 07 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

## కేటాయించిన శాఖలపై మంత్రి శ్రీహరి సంచలన వ్యాఖ్యలు

- గత పదేళ్లలో నాశనమైన శాఖలను తనకిచ్చారని ఆవేదన
- గొర్రెలు, బర్రెలతో తానేం చేయాలని సూటి ప్రశ్న
- ఇది తన అదృష్టమో, దురదృష్టమో అర్థం కావడం లేదన్న శ్రీహరి
- అంతకుముందు కరీంనగర్‌లో క్రీడా పాఠశాలలపై కీలక ప్రకటనలు
- రాష్ట్రంలో కొత్తగా మూడు క్రీడా పాఠశాలల ఏర్పాటుకు హామీ



తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి తనకు కేటాయించిన శాఖలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గత పదేళ్లలో పూర్తిగా దెబ్బతిన్న శాఖలను తనకు అప్పగించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తనకు కేటాయించిన ఐదు శాఖలు అస్తవ్యస్తంగా ఉన్నాయని, వాటిని - మిగతా 2 లో

## 'ఖేలో ఇండియా' రాష్ట్రానికి కేటాయించాలని

- ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- కేంద్రమంత్రికి కీలక విజ్ఞప్తి!
- ఢిల్లీ పర్యటనలో కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయతో రేవంత్ భేటీ
- తెలంగాణలో జాతీయ క్రీడలు నిర్వహించాలని విజ్ఞప్తి
- 'ఖేలో ఇండియా', '40వ జాతీయ క్రీడలు' రాష్ట్రానికి కేటాయించాలని కోరిక
- క్రీడా వసతుల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని మనవి
- క్రీడాకారులకు రైలు ఛార్జీల రాయితీ పునరుద్ధరించాలని డిమాండ్



తెలంగాణలో క్రీడారంగానికి పెద్దపీట వేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. తన ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన సోమవారం కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయతో సమావేశమయ్యారు. తెలంగాణను జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు వేదికగా మార్చేందుకు అవకాశం కల్పించాలని ఈ భేటీలో ఆయన కేంద్రమంత్రిని - మిగతా 2 లో

## కేసీఆర్ నాట్ల మధ్య రేవంత్ ఓట్ల మధ్య రైతుబంధు



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను గాలికొదిలేసిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. కేవలం పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం ఇప్పుడు రైతుబంధు - మిగతా 2 లో

- రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు
- ఓట్ల కోసమే ప్రభుత్వం రైతుబంధు నిధులు విడుదల చేస్తోందని ఆరోపణ
- కేసీఆర్ నాట్ల మధ్య.. రేవంత్ ఓట్ల మధ్య రైతుబంధు ఇస్తున్నారని వ్యాఖ్య
- గ్రామాల్లో ఎరువులు, యూరియా కొరత తీవ్రంగా ఉందని వెల్లడి
- ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శ

## మైనారిటీలు బందీలుగా బతుకుతున్నారు



దేశంలో మైనార్టీలు పౌరులుగా కాకుండా బందీలుగా బతుకుతున్నారంటూ ఏఐఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. భారతదేశంలో మెజారిటీ వర్గాల కంటే మైనార్టీలకే ఎక్కువ ప్రయోజనాలు, రక్షణ లభిస్తోందంటూ కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలపై ఆయన సోమవారం ఘాటుగా స్పందించారు. రిజిజు వ్యాఖ్యలు వాస్తవాలను వక్రీకరించేలా ఉన్నాయని, ముస్లింలు ఎదుర్కొంటున్న వివక్షను ఆయన విస్మరించారని మండిపడ్డారు. ఎక్స్ వేదికగా అసదుద్దీన్ ఒవైసీ సుదీర్ఘ పోస్టులో తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. - మిగతా 2 లో

- రిజిజు వ్యాఖ్యలపై ఒవైసీ ఫైర్
- మైనార్టీలకు అధిక ప్రయోజనాలంటూ కేంద్ర మంత్రి రిజిజు వ్యాఖ్యలు
- మేం బందీలుగా బతుకుతున్నామంటూ తీవ్రంగా స్పందించిన అసదుద్దీన్
- మూకదాడులు, బుల్డోజర్ల కూల్చివేతలపై ఘాటు ప్రశ్నలు
- ముస్లిం విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల రద్దును ప్రస్తావించిన ఒవైసీ
- రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నారని మంత్రికి గుర్తుచేసిన ఎంపీ
- వక్ఫ్ బోర్డు సవరణ చట్టంపై తీవ్ర విమర్శలు

## మీ తండ్రి హయాంలోనే భయపడలేదు మీ రప్పా రప్పాకు భయపడతామా?



"మీ తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మా పార్టీకి చెందిన 164 మంది కార్యకర్తలను పొట్టనబెట్టుకున్నారు. ఆనాడే మేము భయపడలేదు. ఇప్పుడు అధికారం కోల్పోయిన మీ బెదిరింపులకు భయపడతామా?" అంటూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతిపక్షంలోకి వచ్చినా జగన్ వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదని, ఆయన పర్యటనలంటేనే ప్రజల ప్రాణాలు తీయడమని ఘాటుగా విమర్శించారు. నెల్లూరులోని అనిల్ - మిగతా 2 లో

- ప్రతిపక్షంలో ఉన్నా జగన్ వైఖరి మారలేదన్న మంత్రి లోకేశ్
- అధికారం పోయినా ఇంకా హెలికాప్టర్‌లోనే తిరుగుతున్నారని విమర్శ
- పల్నాడు పర్యటనలో కార్యకర్త మృతిపై జగన్ తీరును తప్పుబట్టిన లోకేష్
- కారు కిందపడ్డ కార్యకర్తను కనీసం చూడలేదని తీవ్ర ఆరోపణ
- బ్లేడ్, గంజాయి బ్యాచ్‌లను వైసీపీ ప్రోత్సహించిందని వ్యాఖ్య
- నెల్లూరులో టీడీపీ నేతలతో మంత్రి సమన్వయ సమావేశం

## పార్టీలు కాదు ప్రజలే ముఖ్యం



2లో

- మనస్పర్థలు, కలహాలకు చోటురానివ్వొద్దు
- ప్రత్యర్థి పార్టీలకు అస్సలు చాన్స్ ఇవ్వొద్దు
- అసంతృప్తులు ఉన్నా కలిసి పనిచేయాలి
- సీనియర్ నేత చంద్రబాబు చాతుర్యం ఏపీకి అవసరం
- 2029లో వైసీపీ ఎట్లా అధికారంలోకి వస్తుందో చూస్తాం

## శ్రీశైలానికి కొనసాగుతోన్న వరద

- గేట్లు ఎత్తేందుకు అధికారుల సన్నాహాలు
- జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి 1,98,550 క్యూసెక్కులు జలాశయంలోకి వచ్చి చేరుతోంది
- ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు
- ప్రస్తుతం 190.33 టీఎంసీలకు చేరింది



ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో రాష్ట్రంలోని ప్రాజెక్టులు జలకళను సంతరించుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీశైలానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. ఈ మేరకు జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి 1,98,550 క్యూసెక్కులు జలాశయంలోకి వచ్చి చేరుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు ఔట్ ఫ్లో 59,239 క్యూసెక్కులుగా ఉంది. కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 23,924 క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315, కరెంట్ ఉత్పత్తి ద్వారా నాగార్జున సాగర్?కు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా - మిగతా 2 లో

## కేవలం రూ.100తో భూముల రిజిస్ట్రేషన్





- ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ప్రభుత్వం మరో గుడ్ న్యూస్
- ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు
- గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో నామమాత్ర ఫీజుతో.. వారసత్వ భూముల సక్సెషన్ రిజిస్ట్రేషన్లు
- ఆస్తి యజమానులు మరణించిన అనంతరం వారసులకు సంక్రమించే వాటికి మాత్రమే గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్
- ఆస్తి విలువ రూ. 10 లక్షల లోపు ఉంటే.. రూ. 100, అంతకంటే ఎక్కువ ఉంటే రూ. 1000 ఫీజును స్టాంపు డ్యూటీ
- త్వరలో ప్రారంభించేందుకు సర్కారు వడివడిగా అడుగులు

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. సామాన్యులు.. భూముల రిజిస్ట్రేషన్ విషయంలో ప్రభుత్వ కార్యాలయాల చుట్టు పలుమార్లు తిరగవలసి వస్తుంది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులోభాగంగా గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో నామమాత్ర ఫీజుతో.. వారసత్వ భూముల సక్సెషన్ రిజిస్ట్రేషన్లు త్వరలో ప్రారంభించేందుకు సర్కారు వడివడిగా అడుగులు వేస్తోంది. చర్యలను వేగవంతం చేసింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్ధారించిన మార్కెట్ విలువ ప్రకారం సదరు ఆస్తి విలువ రూ. 10 లక్షల లోపు ఉంటే.. రూ. 100, అంతకంటే ఎక్కువ ఉంటే రూ. 1000 ఫీజును స్టాంపు డ్యూటీ కింద తీసుకోనున్నారు.

**అందుకే ఈ నిర్ణయం..**


ఆస్తి యజమానులు మరణించిన అనంతరం వారసులకు సంక్రమించే వాటికి మాత్రమే గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేస్తారు. తల్లిదండ్రులు మరణించిన అనంతరం వారసత్వంగా వచ్చే ఆస్తులను వారసులు.. తహసీల్దారుకు దరఖాస్తు చేసి, కాగితాలపై రాసుకుంటున్నారు. అయితే వీటికి మ్యుటేషన్లు జరగడం లేదని.. తహసీల్దారు కార్యాలయ సిబ్బంది పలుమార్లు తిప్పుతున్నారంటూ ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. గత ఒక్క ఏడాదిలో 55 వేలకు పైగా ఫిర్యాదులు ప్రభుత్వానికి అందాయి. అదీకాక.. తమ ఆస్తికి ఎందుకు రిజిస్ట్రేషన్ చేయించాలనే ఉద్దేశంతో పలువురు ఉంటున్నారు. దీని వల్ల చనిపోయిన వారి పేర్లు భూముల రికార్డుల్లో అలాగే ఉండిపోతున్నాయి. దీంతో పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.

**ప్రభుత్వ అంచనా..**

గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో మరణ - మిగతా 2 లో

## అమరావతి క్వాంటమ్ వ్యాలీ డిక్లరేషన్

- ఆమోదించిన ప్రభుత్వం
- జూన్ 30న క్వాంటమ్ వ్యాలీ వర్క్‌షాపులో చేసిన డిక్లరేషన్‌కు ఆమోదం
- ఐటీ ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ ఉత్తర్వులు
- అమరావతిని క్వాంటం గేట్ వేగా అభివృద్ధి చేయడమే లక్ష్యం
- క్వాంటం వ్యాలీ లక్ష్యాలు, అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలు, కార్యాచరణ ప్రణాళికలను సమగ్రంగా తెలుపుతూ డిక్లరేషన్





అమరావతిని క్వాంటం గేట్ వేగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్‌ను అమల్లోకి తెచ్చింది. జూన్ 30 న విజయవాడలో వర్క్ షాప్ నిర్వహించి రూపొందించిన క్వాంటమ్ వ్యాలీ డిక్లరేషన్?ని ఆమోదిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఐటి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖ కార్యదర్శి కాటమనేని బాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారు. అమరావతిలో నెలకొల్పే క్వాంటం వ్యాలీ లక్ష్యాలు, అభివృద్ధి కోసం తీసుకో వాల్సిన చర్యలు, కార్యాచరణ ప్రణాళికలను సమగ్రంగా తెలుపుతూ డిక్లరేషన్ ఆమోదించారు. 2035 నాటికి ప్రపంచ క్వాంటం కేంద్రంగా అమరావతిని అభివృద్ధే లక్ష్యమని ఉత్తర్వుల్లో ప్రభుత్వం తెలిపింది. క్వాంటం పరిశోధన, ఆవిష్కరణ, అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ భాగస్వామ్యాలకు - మిగతా 2 లో

## మొదటిపేజీ తరువాయి

# కేవలం రూ.100తో భూముల రిజిస్ట్రేషన్




ధృవీకరణ, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారు. యజమాని మరణించిన అనంతరం వచ్చిన ఆస్తులను వారసులు భాగాలుగా చేసుకుని లిఖితపూర్వకంగా ఏకాభిప్రాయంతో వస్తే.. గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో పని చేసే డిజిటల్ అసిస్టెంట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేస్తారు. సచివాలయాల్లో.. అది కూడా నామమాత్రపు ఫీజులతో రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా వారసులు ముందుకు వస్తారని ప్రభుత్వం అంచనా వేస్తుంది.

**సీఎంచంద్రబాబు సమీక్ష..**

ఇక రిజిస్ట్రేషన్ చేయడం వల్ల భూముల రికార్డుల్లో వివరాలు నమోదు ఆటోమేటిగ్గా జరుగుతుంది. ఆ వెంటనే ఈ పాస్ బుక్ జారీ అవుతుంది. ఆ క్రమంలో వారసుల వద్ద నుంచి ఈ కేవైసీ సైతం తీసుకుంటారు. ఈ అంశంపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించి.. ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ శాఖ నుంచి ఈ విధానం అమలుపై మార్గదర్శకాలు రానున్నాయి. అందుకోసం రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ చర్యలు తీసుకుంటుంది. అందుకోసం రెండు, మూడు మాసాల సమయం పట్టనుందని తెలుస్తోంది.

**వైసీపీ పాలనలో గందరగోళం..**

గత వైసీపీ ప్రభుత్వ పాలనలో గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో అనాలోచితంగా ప్రవేశపెట్టిన దస్తావేజుల రిజిస్ట్రేషన్ గందరగోళానికి దారితీసింది. కానీ ప్రస్తుతం వారసత్వ భూములకు రిజిస్ట్రేషన్ చేస్తారు. స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పర్యవేక్షణలో ఈ ప్రక్రియ జరగనుంది. అందుకోసం డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తుందని తెలుస్తుంది.

# భారత్ లో మైనారిటీలు బందీలుగా బతుకుతున్నారు



"భారతదేశంలో మైనార్టీలు రెండో తరగతి పౌరులుగా కూడా లేరు. మేమిప్పుడు బందీలం" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి చెబుతున్న ప్రయోజనాలు ఏమిటో చెప్పాలని ఒవైసీ నిలదీశారు. "ప్రతిరోజూ పాకిస్థానీ, బంగ్లాదేశీ, జిహాదీ అంటూ పిలిపించుకోవడం ప్రయోజనమా? మూకదాడుల్లో ప్రాణాలు కోల్పోవడమే రక్షణా? మా ఇళ్లు, మసీదులను చట్టవిరుద్ధంగా కూల్చివేయడాన్ని చూస్తూ ఉండటం ప్రత్యేక హక్కా? సాక్షాత్తు ప్రధానమంత్రి నుంచి విద్వేష ప్రసంగాలను ఎదుర్కోవడం గౌరవమా?" అని ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు.రిజిజు ఒక చక్రవర్తిలా కాకుండా, రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తిలా మాట్లాడాలని ఒవైసీ హితవు పలికారు. "మైనార్టీల హక్కులు ప్రాథమిక హక్కులే కానీ, ఎవరూ ఇస్తున్న భిక్ష కాదు" అని ఆయన స్పష్టం చేశారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని ప్రస్తావిస్తూ, హిందూ ఎండోమెంట్ బోర్డులలో ముస్లింలు సభ్యులుగా ఉండలేరని, కానీ వక్ఫ్ బోర్డులలో ముస్లిమేతరులు సభ్యులుగా చేరి మెజారిటీ సాధించేలా చట్టం చేశారని విమర్శించారు.ప్రభుత్వ విధానాల వల్ల ముస్లిం విద్యార్థులు నష్టపోతున్నారని ఒవైసీ ఆరోపించారు. మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్, ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను రద్దు చేయడాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారమే ఉన్నత విద్యలో ముస్లింల సంఖ్య గణనీయంగా పడిపోయిందని తెలిపారు. భారతీయ ముస్లింల పిల్లలు వారి తల్లిదండ్రుల కంటే అధ్వాన్న స్థితిలో ఉన్నారని, తరతరాల అభివృద్ధి తిరోగమనంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము మెజారిటీ వర్గాల కన్నా ఎక్కువ ఏమీ కోరడం లేదని, రాజ్యాంగం హామీ ఇచ్చిన సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని మాత్రమే డిమాండ్ చేస్తున్నామని ఒవైసీ స్పష్టం చేశారు.

# ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



కోరారు.రాష్ట్రంలో 'ఖేలో ఇండియా'తో పాటు ప్రతిష్ఠాత్మకమైన 40వ జాతీయ క్రీడలను నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ విన్నవించారు. ఈ మెగా ఈవెంట్ల నిర్వహణకు తెలంగాణ అన్ని విధాలా సిద్ధంగా ఉందని ఆయన వివరించారు. క్రీడల నిర్వహణకు అవసరమైన శిక్షణ, వసతుల కల్పన కోసం 'ఖేలో ఇండియా' పథకం కింద ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరారు.అదేవిధంగా, జాతీయ క్రీడల్లో పాల్గొనేందుకు వెళ్లే క్రీడాకారులకు గతంలో రైలు ఛార్జీల్లో అందిస్తున్న రాయితీని పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనివల్ల దేశవ్యాప్తంగా ఎందరో క్రీడాకారులకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన


# అమరావతి క్వాంటమ్ వ్యాలీ డిక్లరేషన్

మొదటిపేజీ తరువాయి

ప్రాధాన్యం ఇవ్వనునట్టు వెల్లడించారు. దేశంలోనే అతి పెద్ద క్వాంటం బెడ్‌గా ఉన్న క్యూ -చిప్-ఇన్?ను వచ్చే 12 నెలల్లోనే అమరావతిలో ఏర్పాటు చేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. 2026లో అమరావతిలో క్వాంటం అకాడమీ ప్రారంభించనున్నట్లు తెలిపిన ప్రభుత్వం, వీటి ద్వారా ద్వారా శిక్షణ, ఫెలోషిప్?లు అందజేయనున్నట్లు తెలిపింది.2026 జనవరి 1, నాటికి %×దీవీ% క్వాంటం సిస్టమ్ టూలో ఇన్‌స్టాల్ చేస్తారని తెలిపింది. 2026 జనవరి 1 నాటికి 100 క్వాంటం అల్గారిథమ్‌లను పరీక్షించగల సామర్థ్యం నెలకొల్పడమే లక్ష్యమని ఆదేశాల్లో తెలిపింది. 2028 జనవరి 1 నాటికి ఏటా 1000 కొత్త క్వాంటం అల్గారిథమ్‌లను పరీక్షించడం లక్ష్యంగా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. 2029 జనవరి 1 నాటికి మొత్తం క్వాంటం సామర్థ్యంలో 1000 ప్రభావవంతమైన క్యూబిట్లను సాధించడమే లక్ష్యమని డిక్లరేషన్?లో ప్రభుత్వం తెలిపింది.

**దక్షిణాసియా క్వాంటం కేంద్రంగా అమరావతి : మంత్రి లోకేశ్**

కాగా అమరావతిలో ఏర్పాటు చేసే క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీపై జూన్? 30వ తేదీన నేషనల్ వర్క్‌షాప్? విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన విషయం తెలిసిందే. వర్క్‌షాప్‌లో ప్రముఖ ఐటీ, బహుళజాతి కంపెనీల ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.జనవరి 1 నుంచి అమరావతి కేంద్రంగా క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలు కొనసాగుతాయని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు తెలిపారు. అమెరికాకు సిలికాన్




వ్యాలీ ఎలాగో, అమరావతికి క్వాంటం వ్యాలీ అలా అని చంద్రబాబు పేర్కొన్నారు. క్వాంటం శాటిలైట్ ఆవిష్కరణలతో సాంకేతిక విప్లవానికి సరికొత్త నాంది పలుకుతామన్నారు. క్వాంటం కంప్యూటింగ్‌ను ప్రమోట్ చేసేందుకు ముందుంటానని, ఏపీకి ప్రధాని మోదీ పూర్తి సహకారం ఉందని చెప్పుకొచ్చారు. ప్రపంచానికి మేలు జరిగేందుకు భారత్-అమెరికా దేశాలు కలిసి పనిచేయాలని చంద్రబాబు కోరారు.

# మీ తండ్రి హయాంలోనే భయపడలేదు మీ రప్పా రప్పాకు భయపడతామా?



మొదటిపేజీ తరువాయి

గార్డెన్స్‌లో టీడీపీ పట్టణ నియోజకవర్గ కార్యకర్తలు, నేతలతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎక్కడికి వెళ్లినా మనుషుల్ని చంపుకుంటూ వెళుతున్నారు, పల్నాడు జిల్లా పర్యటనలో ఒకరిని పరామర్శించడానికి వెళ్లి ముగ్గురిని చంపారు. ఒకరిని కారు కింద పడేసి చంపారు. రెండో వ్యక్తి ఊపిరాడక చనిపోయారు. మూడో వ్యక్తి అంబులెన్స్ లో ఇరుక్కుపోయారు. జనసమీకరణ మనం చేయలేక కాదు.. మనవల్ల ప్రజలు ఇబ్బంది పడకూడదు. కార్యకర్త కారు కిందపడితే కనీసం దిగి చూడలేదు. కార్యకర్తను రోడ్డున పక్కన పడేసి వెళ్లిపోయారు. దిగి చూసి ఆసుపత్రికి పంపించి ఉంటే బతికేవాడు. బాధిత కుటుంబం తల్లిని తీసుకువచ్చి కనీసం కూర్చోపెట్టలేదు. గ్లాస్ మంచినీరు అయినా ఇచ్చారా? సొంత కార్యకర్త చనిపోతే నిల్చొని రెండు భుజాలు తట్టి వెళ్లిపోయారు.వైసీపీ తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలి. బ్లేడ్ బ్యాచ్ ను, గంజాయి బ్యాచ్ ను ప్రోత్సహిస్తున్నారు. మీ తండ్రి హయాంలోనే 164 మంది కార్యకర్తలను చంపారు. అప్పుడే భయపడలేదు, మీ రప్పా, రప్పాకు భయపడతామా? ప్రతిపక్షంలో ఉండగా బాబు గారి ఇంటి గేటుకు తాళ్లు కట్టారు. వీరు మాట్లాడతున్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా తిరిగే హక్కు ఉంది. తిరగమంటే మనుషులను చంపుతున్నారు. నిబంధనలు పాటించమంటే ఎదురుదాడి చేస్తున్నారు. చిన్నసందులో వెళ్తా, మరో ముగ్గురుని చంపుతా అంటున్నారు.

**టీడీపీ కార్యకర్తలు అలక మానుకోవాలి**

"మనకు ఉన్న పెద్ద జబ్బు అలగడం. పార్టీలో సంస్కరణల కోసం నేను పోరాడుతున్నా. కొన్ని నిర్ణయాలు తప్పు కావచ్చు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం పోరాడుతున్నా. ఒక్కసారి చంద్రబాబు గారు నిర్ణయం తీసుకున్న తర్వాత తలవంచి పనిచేస్తా. పార్టీ ఫస్ట్, కార్యకర్తలు పస్ట్. కార్యకర్తలు అలక మానుకోవాలి. మన సమస్యలు కలిసికట్టుగా కూర్చొని మనమే పరిష్కరించుకోవాలి..." అని లోకేశ్ హితవు పలికారు.

**1500 మందిని కలిసిన లోకేశ్**

సమన్వయ సమావేశం అనంతరం దాదాపు 1500 మందిని మంత్రి నారా లోకేష్ కలిశారు. వివిధ సమస్యలపై ప్రజలు, కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యల పరిష్కరించి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రతిఒక్కరితో కలిసి ఫోటోలు దిగారు.ఈ కార్యక్రమంలో మంత్రి పి.నారాయణ, జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్, జిల్లా టీడీపీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బీద రవిచంద్ర యాదవ్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఏపీ ఖాదీ అండ్ ఇండస్ట్రీస్ బోర్డు ఛైర్మన్ కేపీ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలానికి కొనసాగుతోన్న వరద

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం 880.40 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలుగా ఉంది. ప్రస్తుతం 190.33 టీఎంసీలకు చేరింది.శ్రీశైలానికి భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా జూన్‌లోనే వరద ప్రారంభమైంది. జులై మొదటి వారానికి దాదాపు జలాశయం నిండిపోయింది. దీంతో అధికారులు ప్రాజెక్టు గేట్లు ఎత్తేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం లేదా బుధవారం నాడు గేట్లు ఎత్తనున్నారు. ఈ మేరకు అధికారులు మంత్రి నిమ్మల రామానాయుడికి ఆహ్వానం పంపించారు. ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజాప్రతినిధులను కూడా ఆహ్వానిస్తున్నారు. గేట్లు ఎత్తే సమయంలో అమాత్యులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా కృష్ణమ్మకు గంగాహారతి ఇవ్వనున్నారు. అదేవిధంగా కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం గేట్లు ఎత్తి నాగార్జున సాగర్‌కు నీటిని విడుదల చేస్తారు.మరోవైపు నదీ పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు గోదావరికి భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద శనివారం నాడు సాయంత్రానికి 28.11 మీటర్లకు నీటి మట్టం పెరిగింది. 48 గేట్ల నుంచి రెండు లక్షల క్యూసెక్కులు స్పిల్ ఛానల్ ద్వారా గోదావరిలోకి వెళ్తోంది.పట్టిసీమ నుంచి 2800 క్యూసెక్కులు పట్టిసీమ వద్ద గోదావరిపై నిర్మించిన ఎత్తిపోతల పథకంలోని ఎనిమిది పంపుల నుంచి



శనివారం 2800 క్యూసెక్కులు ప్రాజెక్టు కుడి కాలువలోకి విడుదల చేశారు.

# పార్టీలు కాదు ప్రజలే ముఖ్యం

మొదటిపేజీ తరువాయి

పవన్ కీలక వ్యాఖ్యలపై ఏపీ, తెలంగాణలో పెద్ద ఎత్తన చర్చ పార్టీలు కాదు.. ప్రజలే తనకు ముఖ్యమని, ఎవరెన్ని అనుకున్నా ప్రజా సంక్షేమం కోసం మరో 15 ఏండ్లపాటు ఏపీలో కూటమి ప్రభుత్వం కొనసాగాలని జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ప్రకాశం జిల్లా పర్యటనలో భాగంగా చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు ఏపీ, తెలంగాణలో హాట్ టాపిక్‌గా మారాయి.. కూటమి పార్టీలకు చెందిన నేతల మధ్య స్పర్థలు, అసంతృప్తులు కొనసాగుతున్నాయని విపక్ష వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. పైకి కలిసి ఉన్నట్లుగా చెప్పుకుంటున్న కూటమి పార్టీలు.. కొన్నిచోట్ల లోలోన కత్తులు దూసుకుంటున్నాయని సెటైర్లు వేస్తున్నారు. జనసేన, బీజేపీ నేతలకు కూటమిలో పెద్దగా ప్రాధాన్యం లేదని వైసీపీ నేతలు ప్రచారం చేస్తున్నారు. ఏపీలో కూటమి పాలన ఏడాది పూర్తి చేసుకున్న వేళ.. గడపగడపకూ టీడీపీ ఎమ్మెల్యేలు, నేతలు వెళుతున్నారు. ఈ సంవత్సర కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రచారం చేస్తున్నారు. కానీ, జనసేన, బీజేపీ నేతలు మాత్రం ఎక్కడా ఈ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. దీనిపై ప్రత్యర్థి వైసీపీ విమర్శల బాణాలు ఎక్కుపెడుతోంది. సరిగ్గా ఇలాంటి వేళ.. ప్రకాశం జిల్లా పర్యటనలో పాల్గొన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ప్రత్యర్థి నేతల కామెంట్లకు కౌంటర్లు వేశారు. ఇదే సమయంలో కూటమి పార్టీలకు కొన్ని సూచనలు చేశారు.

**15 ఏండ్లు కూటమి ఉండాల్సిందే..**

ఏపీలో కూటమి పాలన కనీసం 15 ఏళ్లపాటైనా సాగాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. అప్పుడే ప్రస్తుతం చేపడుతున్న



అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ఫలాలు ప్రజలకు సరిగా చేరతాయన్నారు. ఈ క్రమంలోనే కూటమి పార్టీలు కలిసి కట్టుగా సాగడం ఎంతో అవసరం అంటూ హితబోధ చేశారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా మూడు పార్టీలు కలిసి పోటీ చేసినప్పుడు చిన్నచిన్న అసంతృప్తులు సహజంగానే ఉంటాయన్నారు. అందుకే ఏ పార్టీనీ తక్కువగా అంచనా వేయొద్దని పవన సూచించారు.

**పిడికిలిలా కూటమి ముందుకు సాగాలి..**

అన్ని వేళ్లూ ఒకేలా ఉండవని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. అయినా సరే ఏ వేలి బలం ఆ వేలుకు ఉంటుందన్నారు. అందుకే పిడికిలిలా కూటమి ముందుకు సాగాలన్నారు. ఇక్కడ కూటమి అంటేనే ఓ పిడికిలి అంటూ మూడు పార్టీల కార్యకర్తలకు హితబోధ చేశారు. ఎన్ని సమస్యలు, ఇబ్బందులు వచ్చినా రాష్ట్రాభివృద్ధి కోసం కలిసి ముందుకు సాగడం తప్పనిసరి అన్నారు.

ఇదే సమయంలో తనకు పాలనలో ఏ మాత్రం అనుభవం లేదన్నారు. కానీ, గట్టిగా పోరాడే ధైర్యం మాత్రం ఉందన్నారు. కూటమిలో టీడీపీ అధినేత చంద్రబాబు లేకుండా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఇంత ప్రణాళికా బద్ధంగా నడిపించడం కష్టమని స్పష్టంచేశారు.

**కొట్టుకోమని అధికారం ఇవ్వలేదు..**

కష్టపడమని, సమస్యలు పరిష్కరించమని కూటమి పార్టీలకు ప్రజలు అధికారం ఇచ్చారని ఉపముఖ్యమంత్రి పవన్ అన్నారు. అంతేకాని కొట్టుకోమని కాదంటూ సుతిమెత్తగానే ఘాటైన హెచ్చరికలు చేశారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు గుర్తుపెట్టుకోవాలని సూచించారు. తనకు జనసేన సంక్షేమం, కూటమి సంక్షేమం కంటే ప్రజా సంక్షేమమే ముఖ్యమని చెప్పారు. తద్వారా పరిస్థితులు ఎలా ఉన్నా.. కూటమి పార్టీలు కలిసి కట్టుగా సాగాల్సిందేనన్న సందేశం ఇచ్చారు.

**2029లో ఎలా అధికారంలోకి వస్తారో చూస్తాం..**

కేవలం కూటమి పార్టీల కార్యకర్తలు, నాయకులకు హితబోధ చేయడమే కాకుండా ప్రత్యర్థి పార్టీకి గట్టి వార్నింగ్ ఇచ్చారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. రౌడీయిజానికి, గూండాయిజానికి భయపడితే రాజకీయం చేస్తామా? అంటూ ప్రశ్నించారు. మేం అధికారంలోకి వస్తే అంటూ వైసీపీ నేతలు చెబుతున్నారని.. అసలు 2029లో వైసీపీ ఎలా అధికారంలోకి వస్తుందో చూస్తామని పవన్ కల్యాణ్ సవాల్ విసిరారు. కూటమి కలిసి కట్టుగా సాగాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు చేశారని, ఎన్డీఏ కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న తాను ఆ దిశగా ఎప్పుడూ కృషి చేస్తూ ఉంటానన్న సంకేతాలను మరోసారి బలంగా వినిపించారని పొలిటికల్ అనలిస్టులు, పవన్ అభిమానులు అంటున్నారు.

## కేసీఆర్ నాట్ల మధ్య.. రేవంత్ ఓట్ల మధ్య రైతుబంధు



నిధులను విడుదల చేస్తోందని ఆయన ఆరోపించారు.హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన గత బీఆర్ఎస్ పాలనను ప్రస్తుత ప్రభుత్వంతో పోలుస్తూ విమర్శలు గుప్పించారు. "కేసీఆర్ రైతుల అవసరాలు గుర్తించి నాట్లకు, నాట్లకు మధ్య రైతుబంధు ఇచ్చారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓట్లకు, ఓట్లకు మధ్య రైతుబంధు ఇస్తోంది" అని ఆయన ఎద్దేవా చేశారు. ఇది పూర్తిగా రాజకీయ లబ్ధి కోసమేనని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, గ్రామాల్లో ఎరువులు, యూరియా కొరత తీవ్రంగా ఉందని హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వం రైతుల అవసరాలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాల వల్ల పాలన కుంటుపడిందని ఆయన ఆరోపించారు.

## కేటాయించిన శాఖలపై మంత్రి శ్రీహరి సంచలన వ్యాఖ్యలు



చూస్తుంటే ఇది తన అదృష్టమో లేక దురదృష్టమో అర్థం కావడం లేదని అన్నారు."పశుసంవర్థక శాఖ మొత్తం గందరగోళంగా ఉంది. యువజన సర్వీసులు ఇచ్చి నన్నేం చేసుకోమంటారు? గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి?" అని మంత్రి శ్రీహరి నిరాశ వ్యక్తం చేశారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయా ంశంగా మారాయి. అంతకుముందు కరీంనగర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి శ్రీహరి మాట్లాడుతూ, క్రీడల అభివృద్ధికి పలు హామీలు ఇచ్చారు. కరీంనగర్‌లోని అంబేడ్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్‌తో పాటు, కబడ్డీ, హ్యాండ్‌బాల్ కోర్టులు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్‌లలో కొత్త క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కరీంనగర్ క్రీడా పాఠశాలను ఇంటర్మీడియట్ స్థాయికి అప్‌గ్రేడ్ చేస్తామని కూడా ఆయన హామీ ఇచ్చారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
మంగళరం 08 - 07 - 2025

## బీజేపీ నాయకుడు నాయిని సందీప్ కు ఘన సన్మానం



**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్ జన్మదినం సందర్భంగా సోమవారం గజ్వేల్ లో బిజెపి పట్టణ అధ్యక్షుడు మనోహర్ యాదవ్ బిజెపి శ్రేణులతో కలిసి నాయిని సందీప్ కు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మనోహర్ యాదవ్ మాట్లాడుతూ నాయిని సందీప్ వ్యాపార రాజకీయరంగంలో రాణిస్తూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న నాయిని సందీప్ కు మంచి రాజకీయ భవిష్యత్తు ఉన్నదని అన్నారు, నాయిని సందీప్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పార్టీ పూర్వ వైభవం తీసుకురావాలి



టిడిపి నియోజకవర్గం పరిశీలకులు

గుమ్మడి అంజిరెడ్డి

**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్,జూన్ 7.** పార్టీ పూర్వ వైభవం తీసుకురావాలి అని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ గుమ్మడి అంజిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడారు. సందర్భంగా మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. భువనగిరి మండల పార్టీ నూతన అధ్యక్షులుగా రేగు బీరప్ప, ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా సిద్దగోని ధనుంజయ ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి భువనగిరి పార్లమెంట్ హడక్ కమిటీ కన్వీనర్ కుందారపు కృష్ణమాచారి , మాజీ మండల అధ్యక్షులు ఎర్రబోయిన రమేష్, మండల టిడిపి నాయకులు గోపి ప్రభాకర్, వానిశెట్టి సురేష్ రెడ్డి, ఏనబోయిన కనకరాజు, బోయిని బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా సహించేది లేదు

అక్రమాల పుట్ట కొండమడుగు గ్రామపంచాయతీ

ప్రత్యేక అధికారి మజీద్ షో ఖాజ్ నోటీస్

కార్యదర్శి అలివేలు సస్పెండ్

సమగ్ర విచారణకు డిప్యూటీ సి ఇ ఓ

విష్ణువర్ధన్ రెడ్డి కి ఆదేశాలు


కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,జూలై 7. :** అధికారులు అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా సహించేది లేదని కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామపంచాయతీ అక్రమాలపై కలెక్టర్ సీరియస్ గా స్పందించారు.

పలు అక్రమాలకు పాల్పడిన గ్రామ పంచాయతీ సెక్రెటరీ అలివేలు ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మండల పంచాయతీ అధికారి, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి మాజిద్ ను ఎందుకు సస్పెండ్ చేయకూడదో తెలుపాలి అంటూ షో ఖాజ్ నోటీసులు జారీ చేశారు. సెక్రెటరీ పై సమగ్ర విచారణ జరపాలని డిప్యూటీ సీఈవో విష్ణువర్ధన్ రెడ్డిని ఆదేశించారు జిల్లాలో మేజర్ గ్రామ పంచాయతీలలో ఇటువంటి వాటిపై విచారణ జరపాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర రావుకు ఆదేశించారు.

## విద్యాహక్కు చట్టం నిబంధనలు పాటించకుండా పాఠశాల యజమాన్యాలు నడుపుతున్నాయి.



**తెలంగాణ సేన న్యూస్ :** అందోల్ నియోజకవర్గం -జోగిపేట మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రైవేటు పాఠశాలలపైన చర్యలు తీసుకోవాలని తమరితో మనవి చేయునది. జోగిపేట మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రైవేటు పాఠశాలలు (1) దేవర పబ్లిక్ స్కూల్ (2) సాయి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ (3) కృష్ణవేణి స్కూల్, (4) ఆక్సుర్డ్ పబ్లిక్ స్కూల్ (5) కేంబ్రిడ్జ్ పాఠశాలలో కనీస సౌకర్యాలు, కొన్ని పాఠశాలలు అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారు. అనుమతులు లేకున్నా పాఠశాలలో స్టేషనరీని కొనసాగిస్తున్నారు. దీంతో స్కూల్ యాజమాన్యం నిర్ణయించిన ధరలకే పుస్తకాలు, యూనిఫాంలు విక్రయిస్తున్నారు. దీని వల్ల విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక భారం పడుతుంది. ఫ్రీక్వెన్సీ సరిగ్గా లేని బస్సులలో ఉదయం 7 గంటలకు విద్యార్థులను ఎక్కి చుకొని స్కూల్ సమయం 9గంటలకు సుమారు 15 కిలోమీటర్లు 2 గంటలపాటు బస్సులలోనే తిప్పుతారు. ఒక్కొక్క బస్సులో 70 నుంచి 80 వరకు విద్యార్థులు ఉంటారు. విద్యాహక్కు చట్టం నిబంధనలు పాటించకుండా యజమాన్యాలు పాఠశాలలను నిర్వహిస్తున్నారు. కావున ఆయా పాఠశాలలపై తగిన చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేసి తల్లిదండ్రులకు ఫీజుల భారం తగ్గించాలని కోరుతున్నారు.

## వన మహోత్సవంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి



**ముధోల్:07జూలై(తెలంగాణ సేన న్యూస్) :** వనమహోత్సవంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని గ్రామపంచాయతీ ఈవో అన్వర్ ఆలీ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో మొక్కలను నాటాలన్నారు. మొక్కలే జీవకోటికి ఆధారమ ని పేర్కొన్నారు. భావితరాలకు మొక్కలే జీవన ఆధారమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రత్నాకర్, రాజేశ్వర్, పిఈటి శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఛట్ట విరుద్ధంగా అబార్జషన్‌లు చేసిన డాక్టర్ పై చర్యలు

ఆస్పత్రిని బ్లాక్ లిస్టులో పెట్టాలి

బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు. కొడారి వెంకటేష్






**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూలై 7 :** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని గాయత్రి ప్రైవేట్ ఆసుపత్రిలో ఇద్దరు వివాహిత మహిళలకు అబార్షన్ చేసిన డాక్టర్ శివకుమార్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కోడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ,భువనగిరి పట్టణంలో ఆదివారం రాత్రి అబార్షన్ లు,లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన డాక్టర్ క్రిమినల్ కేసులు నమోదు చేసి,జిల్లా లో ఎక్కడా వైద్యసేవలు అందించకుండా ఉండేటట్లు బ్లాక్ లిస్టులో పెట్టాలని కోరారు. , జులై ఒకటిన "డాక్టర్స్ డే" సందర్భంగా ప్రభుత్వ,ప్రైవేటు డాక్టర్ లతో కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసి, లింగ నిర్ధారణ పరీక్షలు , అక్రమ అబార్షన్ లు చేయరాదని ఆదేశాలు జారీ చేసిన విషయాలు గుర్తు చేశారు. కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు చేస్తూ పట్టణంలోని పలు ప్రైవేటు ఆసుపత్రుల్లో అక్రమంగా యదేచ్ఛగా అబార్షన్ లు, స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. జిల్లాలోని పలు ప్రైవేటు స్కానింగ్ సెంటర్లు చట్ట విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ, పుట్టబోయే బిడ్డ అమ్మాయా, అబ్బాయా అని తల్లిదండ్రులకు ముందే చెబుతున్నారని ఆయన అన్నారు. మన దేశంలో 1971 సంవత్సరం లోనే "గర్భస్రావం చట్టం", 1994 లో "లింగ నిర్ధారణ నిషేధ చట్టాలు" అమల్లోకి వచ్చాయని ఆయన అన్నారు. జిల్లా వైద్యాధికారుల నిర్లక్ష్యం కారణంగానే లింగ నిర్ధారణ పరీక్షలు, గర్భస్రావం లు జరుగుతున్నాయని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారులు చొరవ తీసుకుని చట్ట విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు, అక్రమంగా అబార్షన్ లు చేస్తున్న వారిపై ఉక్కు పాదం మోపాలని ఆయన డిమాండ్ చేశారు.

## సమయపాలన పాటించని వెటర్నరీ డాక్టర్ లు

శాఖాపరమైన క్రమశిక్షణా చర్యలు

గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులు దెయ్యాల నరసింహ

భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,జూలై 7. : సమయపాలన పాటించని పశు వైద్య అధికారులు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని , గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం సమర్పించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో సమయ పాలన పాటించకుండా విధులకు సకాలంలో హాజరుకాని ఆత్మకూరు(ఎం) మండలం పారుపల్లి,భువనగిరి మండలం రాయగిరి,భూధాన్ పోచంపల్లి జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ లపై శాఖా పరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మ కోరారు. కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ వెటర్నరీ డాక్టర్లు సమయపాలన పాటించి గొర్ల కాపరులకు అందుబాటులో ఉండాలని,మందల వద్దకు వెళ్లి గొర్రెలు, మేకలకు యేడాదికి మూడుసార్లు ఉచితంగా నట్టల మందులు తాపాలని,చిటుక రోగం, మూతివాపు, పారుడురోగం, దొబ్బరోగం, డెక్కవాపు, కీళ్ళవాతంతో పాటు సీజన్ లో వచ్చే అన్ని రకాల రోగాలకు ఉచితంగా మందులు ఇచ్చి ఏలాంటి ఫీజులు తీసుకోకుండా వైద్య సేవలు అందించాలని కోరారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా వృత్తిదారులు,గొల్ల కురుమలము సమీకరించి పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు, భువనగిరి మండల అధ్యక్ష,కార్యదర్శులు దేవునూరి బాలయ్య,పాక జహాంగీర్,జిల్లా కమిటీ సభ్యులు రాయగిరి సొసైటీ అధ్యక్షులు మన్నెబోయిన రాజలింగం,ఉపాధ్యక్షులు మేడబోయిన యాదగిరి,మేకల శ్రీశైలం,స్వామి,నర్సింహ్మ,వెంకటేష్ పాల్గొన్నారు.

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ మరియు జన్మదిన శుభాకాంక్షలు

చెప్పులు కుట్టిన చేతితో చరిత్రగా రాస్తున్నా

**తెలంగాణ సేన న్యూస్ :** జూబ్లీహిల్స్ కాంసెన్సీ రైమత్ నగర్ డివిజన్ లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకల్లో కేక్ కటింగ్ చేయడమైనది. ఎస్సీ వర్గీకరణ మాదిగ అమరవీరుల ఆశయాలను. సాధించిన యోధుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 7/6/2025 సోమవారం రోజున . రైమాత్ నగర్ డివిజన్ లో అంబేద్కర్ సెంటర్లో భారీ ఎత్తున ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించడం జరిగినది.ఎస్సీ వర్గీకరణ ఉద్యమం 30 ఏళ్లుగా ఈదుమూడి చిన్న గ్రామంలో 20 మంది యువకులతో హక్కులు ప్రారంభమైన ఉద్యమం 1994 నుండి నేటి వరకు 31 సంవత్సరాలు గా భారతదేశం వ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణ ఉద్యమం జరుగుతుంది.చెప్పులు కుట్టిన చేతితో చరిత్రతిరగరాస్తున్న. దండోరా దళపతి. పద్మశ్రీమందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమం సాధించుకోవడం అయినది. మరియు వికలాంగుల సమాజానికి పింఛన్లు 200 నుంచి 4 వేల వరకు అమలు. గుండె జబ్బుల పిల్లల ఉద్యమంతో నేడు ప్రతి గడపకు ఆరోగ్యశ్రీ పథకం

ఆకలి కేకల పోరాటంతో నాలుగు కిలోల బియ్యం పెంపు తెలంగాణ కదుపుకోత మహాసభ ద్వారా తెలంగాణ అమరవీరులకు ఉద్యోగాలు.ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు అమలు. తదితర సామాజిక అంశాల ద్వారా ప్రజలను చైతన్యం చేసిన మహా ఉద్యమ నేత మందకృష్ణ నాయకత్వం లో ప్రజా ఉద్యమాలు జరిగాయి. వారి నాయకత్వంలో. ఉద్యమించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ కాంసెన్సీ ఇంచార్జ్ రామకృష్ణ మాదిగ కో ఇన్చార్జ్ మహేందర్ మాదిగ, సోమాజిగూడ ఇన్చార్జ్ పురుషోత్తం మాదిగ, సాయి మాదిగ వెంకటేష్ మాదిగ,ప్రేమ్ కుమార్ మాదిగ (చిన్న) మేతరి రాజు మాదిగ, ఆనంద్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు





## నిర్మల్ లో అడ్మిషన్లు.. వరంగల్ లో కాలేజ్..!!

పాలకుల నిర్లక్ష్యం!?..అధ్యాపకుల స్వార్థం...

ఒక ఉన్నత విద్యా సంస్థ కథ!

వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్

విశ్లేషణ 9848559863



**నిర్మల్/జూలై 07/తెలంగాణ సేన న్యూస్ :** విద్యాపరంగా వెనుకబడిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా విద్యార్థులకు ఉన్నత విద్యను చేరువ చేయాలనే మహత్తర లక్ష్యంతో నిర్మల్ జిల్లా కేంద్రంలో కాకతీయ యూనివర్సిటీకి అనుబంధంగా ఒక పీజీ కళాశాలను మంజూరు చేశారు. ఒక సుందరమైన భవనం, ఉన్నతమైన ఆశయాలతో ప్రారంభమైన ఈ విద్యాసంస్థ, ప్రస్తుతం పాలకుల నిర్లక్ష్యం, అధ్యాపకుల స్వార్థానికి బలై, ప్రశ్నార్థకంగా మారింది. ఒకప్పుడు ఆశలు చిగురింపజేసిన ఈ కళాశాల, ఇప్పుడు ఉమ్మడి జిల్లా ఆదివాసీ, వెనుకబడిన తరగతి విద్యార్థులకు అందని ద్రాక్షగా మిగిలింది.

**నిర్మల్‌లో అడ్మిషన్లు, వరంగల్‌లో కాలేజ్: ఇది అంతుచిక్కని మాయాజాలం!**

"నిర్మల్ పీజీ కళాశాల" అనే పేరుతోనే కొనసాగుతున్నా, ఇక్కడి విద్యా వ్యవహారాలు మాత్రం విచిత్రంగా మారాయి. నిర్మల్‌లో అడ్మిషన్లు జరుగుతున్నాయి, కానీ తరగతులు మాత్రం జరగడం ఇక్కడున్న కళాశాలను వరంగల్‌లో సుబేదారిలోని సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలకు తరలించి అక్కడి నుండి క్యాంపస్ కు తరలించడం జరిగింది. ఈ తతంగమంతా ఈ కళాశాలలో పనిచేసిన వరంగల్ వాస్తవ్యులైనటువంటి సిబ్బందే అని తీవ్ర ఆరోపణలున్నాయి. ప్రస్తుతం ఈ కళాశాలలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులలో జరిగి తరగతులను నిర్వహించకుండా ఇంటర్నల్ మరియు సెమిస్టర్ పరీక్షలను చూచిరాతలతో కొనసాగించడం పలు విమర్శలకు తావిస్తుంది.ప్రస్తుతం ఈ కళాశాలలో ప్రవేశాలు పొందిన విద్యార్థుల భవిష్యత్తు ఆ గమ్య గోచరంగా మారింది.కొందరు అధ్యాపకుల స్వార్థపూరిత నిర్ణయాలు, నిర్మల్ జిల్లా పాలకుల నిర్లక్ష్యం కారణంగానే ఈ పీజీ కళాశాలను వరంగల్‌కు తరలించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విడ్డూరం ఏమిటంటే, ఇప్పటికీ నిర్మల్ జిల్లా పీజీ కళాశాల పేరు మీదే అధ్యాపకులకు వేతనాలు అందుతున్నాయంటే, ఈ వ్యవహారం ఎంత అక్రమంగా నడుస్తుందో అర్థమవుతోంది.

**అడవి బిడ్డలకు అందని ఉన్నత విద్య: కబ్జా కోరల్లో కళాశాల భూమి!**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆదివాసీ ప్రాంతం, చదువుల్లో వెనుకబడి ఉంది. ఇలాంటి చోట ఉన్నత చదువులు అందించాలనే సదుద్దేశంతో ఏర్పాటు చేసిన పీజీ కళాశాల, ఇప్పుడు అందని ద్రాక్షగా మారింది. జిల్లా కేంద్రంలో అన్ని హంగులతో నిర్మించిన అందమైన పీజీ కళాశాల భవనం ఉన్నప్పటికీ, అది అద్దెకు ఇస్తున్నారా, లేక అక్రమంగా ఉంటున్నారా అనే దానిపై స్పష్టత లేదు. అంతేకాదు, ఈ కళాశాలకు చెందిన విలువైన భూమి కబ్జాదారుల చేతుల్లోకి వెళ్ళిపోయిందని ఆవేదన వ్యక్తమవుతోంది. అడిగే నాథుడు లేడు, పట్టించుకునే నాయకుడు లేడు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాయకుల అనుచరుల అక్రమాలకు ఈ భూమి గురైందనే బలమైన అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**పాలకుల స్వార్థం, హామీలు గాలివాటం: నాయకుల చిత్తశుద్ధిపై ప్రశ్నార్థకం**

ఉమ్మడి జిల్లా ఏజెన్సీ ఏరియా కావడంతో, విద్యార్థులకు ఉన్నత చదువులు అందించాలన్న తపనతో గత ప్రభుత్వాలు నిర్మల్ జిల్లా కేంద్రంగా పీజీ కళాశాలను ఏర్పాటు చేశాయి. కానీ, ప్రస్తుత నిర్మల్ జిల్లా రాజకీయ నాయకుల స్వార్థం కారణంగానే ఈ కళాశాల నిర్మల్ నుండి తరలిపోయిందని విద్యార్థులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. కళాశాలను తిరిగి నిర్మల్‌కు తీసుకురావాలని వేడుకున్న విద్యార్థులను నాయకులు కసురుకుంటున్నారని, వారి సమస్యలను పరిష్కరించలేకపోతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ







దారుణమైన పరిస్థితి నిర్మల్ జిల్లా రాజకీయ నాయకుల తీరును, జిల్లా అభివృద్ధి పట్ల వారికున్న చిత్తశుద్ధిని తీవ్రంగా ప్రశ్నిస్తోంది. అక్రమంగా దోచుకోవడం తప్ప, జిల్లాకు ఉన్నత విద్యను అందించాలనే తపన ఏ ఒక్క నాయకుడికి లేదని స్పష్టమవుతోందని విద్యార్థులు వాపోతున్నారు. ప్రతి నాయకుడికి ప్రైవేట్ కళాశాలలు ఉండటంతో ప్రభుత్వ విద్యా సంస్థల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని అభిప్రాయపడుతున్నారు.

## వర్గీకరణకు మద్దతు పలికిన అన్ని రంగాల వర్గాల కు కృతజ్ఞతలు

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు

ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

ఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్

బిర్రు మహేందర్ మాదిగ

**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,జూలై 7. :** వర్గీకరణకు మద్దతు పలికిన అన్ని వర్గాల ప్రజా సంఘాలకు, పార్టీల కు ప్రత్యేక కృతజ్ఞతలు అని ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ బిర్రు మహేందర్ తెలిపారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం పురస్కరించుకొని ఆయన పిలుపుమేరకు పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేసి, కేక్ కట్ చేశారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సంబరాలను వేడుకలు జరుపుకున్నారు.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన



వేడుకలు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ అధ్యక్షత ఘనంగా స్వీట్లు పంపిణీ చేశారు. సందర్భంగా మాట్లాడుతూ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 30 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్ ల వర్గీకరణ సాధన కోసం పోరాటం చేసి సాధించుకోవడం జరిగింది అని, 31 సంవత్సరం సాధించుకున్న సంవత్సరంగా భవిష్యత్తులో సమాజం కోసం పాటు పడతామని సందర్భంగా వెల్లడించారు.

కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాదిగ , అడ్వకేట్ నాగారం అంజయ్య , దుప్పల్లి అనిల్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి కో ఇన్చార్జ్ ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ,ఈ బండారు రవి వర్ధన్ మాదిగ ,టిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇటికల దేవేందర్ మాదిగ, జాంగిర్ మాదిగ, బండారు శివశంకర్ మాదిగ, వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు నరసింహ ,ఇంజ మహేష్ మాదిగ, ఉపేందర్ మాదిగ, బర్రె సుదర్శన్, నల్ల కృష్ణ ,మేడి కోటేష్ ,కోటి రమేష్ ,బుగ్గ దేవేందర్ ,శివలింగం ,మాజీ కౌన్సిలర్ ప్రదీప్ ,బొడ్డు కిషన్, గాద శంకర్ ,గుడ్డంకి నరసింహ ,సిల్వర్ రమేష్ , దర్గా గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు అబార్షన్ పోలీస్ అదుపులో డాక్టర్ శివ


భువనగిరిలో గాయత్రి ఆస్పత్రి పై ఎస్ఓటి పోలీసుల దాడి

ఎస్ ఎల్ ఎన్ ఎస్ ల్యాబ్ లో లింగ నిర్ధారణ పరీక్షలు

ల్యాబ్ యజమాని పై కేసు నమోదు

పరారీలో పాండు

**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూలై 7 :** పట్టణంలోని గాయత్రి ప్రైవేట్ ఆసుపత్రిలో మహిళలకు అబార్షన్ చేసిన సంఘటన వెలుగులోనికి వచ్చింది. భువనగిరి ఎస్ఓటి ఎస్సై కుమారస్వామి ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మికంగా దాడి చేశారు. డాక్టర్ శివను అదుపులోనికి తీసుకొని విచారిస్తున్నారు. వివరాలలో నికి వెళితే ఆదివారం సాయంత్రం జిల్లాకు చెందిన ఇద్దరు మహిళలకు అబార్షన్ చేసి పేషంట్ లను అబ్జర్వేషన్ లో ఉంచగా, పోలీసులు కు అందిన విశ్వాసనీయ సమాచార మేరకు ఆస్పత్రి పై దాడి చేసినట్లు తెలిసింది. డాక్టర్ శివను అదుపులో తీసుకొని విచారణ చేపడుతున్నారు అని తెలిపారు. ఆసుపత్రికి అనుబంధంగా ఉన్న ఎస్ ఎల్ ఎన్ ఎస్ ల్యాబ్ లో స్కానింగ్ సెంటర్ లో లింగ నిర్ధారణ చేసిన సమాచార మేరకు ల్యాబ్ యజమాని పాండు పై కేసు నమోదు చేసి ఆరా తీస్తున్నట్లు సమాచారం . లింగ నిర్ధారణ అబార్షన్ ల పై ఇటీవల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రైవేటు ఆసుపత్రుల పై నిగా కఠిన తరం చేసి హెచ్చరికలు జారీ చేసిన సంఘటన వెలుగులోనికి రావటం జిల్లాలో చర్చ నియాంశంగా మారింది వెలుగులోకి రాకుండా ఇంకెన్నో ఉండవచ్చునని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
మంగళవారం 08 - 07 - 2025

## కాంగ్రెస్ పార్టీ నిరంకుషత్వ పాలనకు వ్యతిరేకంగా ఏటూరునాగారంలో ములుగు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**ములుగు తెలంగాణ సేన :** ములుగు జిల్లాలో ఎమర్జెన్సీ పాలన తలపిస్తోంది అక్రమ అరెస్టులను ఖండిద్దాం ఏటూరునాగారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమారి లక్ష్మణ్ బాబు గారిని హౌస్ అరెస్టు చేయగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున లక్ష్మణ్ బాబు ఇంటికి తరలివచ్చి హౌజా అరెస్టుకు నిరసన తెలియజేస్తూ భారీ ఎత్తున ర్యాలీలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ నిరంకుశ పరిపాలన వ్యతిరేకంగా నినాదిస్తూ ముందుకు సాగుతూ లక్ష్మణ్ బాబు ఇంటి నుండి బస్టాండ్ వరకి ర్యాలీలు పాల్గొని కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇల్లు విషయంలో అత్యంత దుర్మార్గమైనటువంటి చర్యలకు పాల్పడుతుందని ఇందిరమ్మ ఇల్లు రాని లబ్ధిదారులు ఇల్లు కావాలని వాట్సాప్ లలో మెసేజ్ పెడుతూ అర్హులైన వారికి రావట్లేదని మెసేజ్లు పెడితే కాంగ్రెస్ గుండాలు బెదిరించి ఆత్మహత్యకు ప్రేరేపించే విధంగా పాల్పడుతున్నారని ఈ సందర్భంగా కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు మండిపడ్డారు ములుగు జిల్లాలో సీతక్క ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ పరిపాలన నడుస్తుందని ఆనాటి ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలను గుర్తు చేసుకునే విధంగా ఉందని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు

## పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ /జూలై 07/తెలంగాణ సేన న్యూస్. :** ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే సంబంధిత శాఖలు సమన్వయంతో ప్రజల సమస్యలు పరిష్క రించాలని సూచించారు. భూభారతి చట్ట అమలుపై తహసీల్దార్లు కచ్చితంగా పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.వనమహోత్సవం సందర్భంగా మొక్కల నాటే కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. త్వరలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుల అధ్యక్షతన నిర్వహించనున్న దిశా కమిటీ సమావేశానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలపై సమగ్ర నివేదికలను సిద్ధం చేయాలని సూచించారు. జూలై 9న జిల్లా కేంద్రంలో ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు, న్యాయనిపుణులు పాల్గొని చట్ట విశ్లేషణ చేస్తారని పేర్కొన్నారు. అంతేకాక, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఎస్సీ/ఎస్టీ కమిషన్ ఆదేశాల ప్రకారం ప్రతి నెల 30వ తేదీన సివిల్ రైట్స్ దినోత్సవాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వర్ష కాలంలో వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి .డాక్టర్ మల్లికార్జున్



**ముధోల్ జూలై 7 ( తెలంగాణ సేన న్యూస్ ):** వర్షాకాల సమయంలో సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ మల్లికార్జున్ అన్నారు. గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత అవసరమని ప్రతి ఒక్క ఇంటి ఆవరణలో ఎలాంటి వర్షపు నీరు ఎప్పటికప్పుడు శు నిలువ లేకుండా నీటి కుళాయిలలోశు భ్రపరచుకోవాలని వర్షపు నీరు నిల్వ ఉన్నట్లయితే వాటిలో దోమలు చేరి ఆ దోమలు కుట్టడం ద్వారా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు సోకుతాయని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జ్వరం వచ్చినట్లయితే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని నిర్లక్ష్యం చేస్తే ప్రాణానికే ప్రమాదం జరుగుతుందని అన్నారు. మరి ముఖ్యంగా చిన్నపిల్లల పట్ల చాలా జాగ్రత్త తీసుకోవాలని వారిని వర్షపు నీటిలో తడవకుండా చూడాలని వారి దుస్తులను ఎప్పటికప్పుడు మార్చాలని ఇంట్లో తాగునీరు గోరువెచ్చగా నీళ్లు వేడి చేసుకొని తాగాలన్నారు. ప్రజలు జ్వరం రాగానే నిర్లక్ష్యం చేసి తీవ్రతరం అయిన తర్వాత లక్షల రూపాయలు హాస్పిటల్లో ఖర్చు పెడతారని ముందు జాగ్రత్త పడితే త్వరగా నయం అవుతుందని ఆయన తెలిపారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుక్స్ పంపిణీ






**వాసవి క్లబ్ సేవలు అభినందనీయమని** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో వాసవి క్లబ్ భువనగిరి, వాసవి క్లబ్ యాదాద్రి భువనగిరి వారి సహకారంతో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు దాదాపు పదివేల నోటు పుస్తకాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు వాసవి క్లబ్ సౌజన్యంతో యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు దాదాపు పదివేల నోటు పుస్తకాలను అందజేయడం సంతోషంగా ఉందని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు సేవ చేయడమే లక్ష్యమని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ హనుమంతరావు, డీఈవో సత్యనారాయణ, మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవలు అభినందనీయమని వారి సేవలను మరింత విస్తృతపరచాలని కోరారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు మహేష్, వి ఎన్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## రైతుల అభ్యున్నతికి కృషి చేస్తా

**ముధోల్/జూలై 07/తెలంగాణ సేన న్యూస్.:**రైతుల అభ్యున్నతికి కృషి చే స్తానని ఎమ్మెల్యే పవార్ రామా రావు పటేల్ అన్నారు. సోమ వారం మండల కేంద్రమై న ము ధోల్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కా ర్యాలయంలో వ్యవసాయ శా ఖ ఆధ్వర్యంలో ఎన్ఎఫ్ ఎస్ ఎం మినికిట్స్ కంది విత్తనాల కార్యక్రమానికి హాజరై రైతులకు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కేంద్ర ప్రభుత్వం స బ్సిడీ పైన పరికరాలను అం దజేస్తుందని అన్నారు. రైతులు వ్యవసాయ అధికారుల సల సూచనలు తీసుకొని పం ట లను పండించి అధిక దిగుబ డులను సాధించాలన్నారు అనంతరం కుబీర్ ,బాసర,లోకే శ్వరం, త నుర్ మండలాల రైతులకు కంది విత్తనాలను అందజేశారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చెర్మన్ ఆనంద్ రావు పటేల్,డి విజన్ ఆత్మ చెర్మన్ నర్సారెడ్డి, బైంసా ఆత్మ చెర్మన్ వివేక్, ఏ డి ఏ వినయ్ బాబు, ఏడి వీణ, ఆత్మ డైరెక్టర్ కిషన్ పతంగే, పి ఏ సి ఎస్ డైరెక్టర్ సుదర్శన్, ఏవో లు రచన,సారిక,మనీషా, గిరిరాజ్,బీజేపీ మండల అధ్య క్షులు కోరి పోతన్న, నాయకు లు తాటి వార్ రమేష్,మోహన్ యాదవ్, జీవన్, బతినోళ్ల సా యి,స ప్పటోళ్ల పోతన్న, రైతు లు తదితరులు పాల్గొన్నారు...

# నకిలీ విత్తనాలతో రైతులు మోసపోవద్దు

విత్తన చట్టాన్ని రూపొందించుటకు చర్యలు తీసుకుంటున్నాం.

కర్రె గుట్టలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతాం

. జిల్లా అధికారుల సమిష్టి కృషితోనే రైతులకు నష్ట పరిహారం.

పట్టు వదలని విక్రమార్కుడిలా పనిచేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ , సహకారం, చేనేత, వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు.

ఇందిరమ్మ పాలనలో దళారీ దందా ఉండదు.

గిరిజన ప్రాంతంలో నకిలీ పదం వినిపిస్తే సహించేది లేదు.

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.



**ములుగు జిల్లా ప్రతినిధి తెలంగాణ సేన:**

నకిలీ విత్తనాలతో రైతులు మోసపో వద్దని, విత్తన చట్టాన్ని రూపొందించుటకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ , సహకారం, చేనేత, వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో వాజేడు, వెంకటాపురం, కన్నాయి గూడెం మండలాల్లో 1521 ఎకరాల్లో మొక్కజొన్న వేసి పంట నష్టపోయిన 671 రైతులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ , సహకారం, చేనేత, వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, తెలంగాణా వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి, తెలంగాణా విత్తనాభివృద్ధి సంస్థ

చైర్మన్ ఎస్. అన్వేష్ రెడ్డి, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటీడిఏ పి.ఓ.చిత్ర మిశ్రా లతో కలిసి 3 కోట్ల 80 లక్షల 97 వేల 264 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

మాట్లాడుతూ జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాల్లో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతులందరికీ ప్రైవేట్ కంపెనీల ద్వారా నష్టపరిహారం అందించడం జిల్లా అధికారుల సమిష్టి కృషితోనే సాధ్యమైందని, రాష్ట్రంలోని రైతులకు లక్ష అయిదు కోట్ల రూపాయలు అందించి రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నామని అన్నారు. రైతులు విత్తనాలతో మోసపోకుండా రాష్ట్రంలో విత్తన చట్టాన్ని రూపొందిస్తున్నామని అన్నారు. ఆదివాసీల జీవన విధానంలో మార్పు రావడానికి మంత్రి సీతక్క ప్రజా జీవితాన్ని ప్రారంభించడం గొప్ప విషయమని, ప్రైవేటు కంపెనీల యజమానుల మెడలు వంచి రైతులకు నష్టపరిహారం అందించడం జిల్లా అధికారుల కృషి ఎన్నటికీ మరువలేమని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అభివృద్ధి ఫలాలను అమలు చేస్తున్నదని, గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు కలిగినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ములుగు జిల్లాలో పర్యటక ప్రాంతాలు ఉన్నాయని, రానున్న రోజులలో కర్రెగుట్టలను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దామని తెలిపారు. గతం లోని పాలకులు రైతులకు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకున్నారని, తాము అధికారంలోకి వచ్చిన అనంతరం ఇందిరమ్మ రాజ్యం ద్వారా రైతులకు అన్ని సంక్షేమ ఫలాలను అందజేస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రతిపక్షాలు సహకరించకపోయిన అప్పులు తీర్చుతూనే నూతన పథకాలను. ప్రవేశపెడుతున్నామని, జిల్లాలో పామాయిల్ పంట సాగు చేయడమే కాకుండా హార్టికల్చర్, సెరికల్చర్ ద్వారా రైతులకు ఆదాయం అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా విత్తనాలు, ఫర్టిలైజర్ కొనుగోలు చేసిన పక్షంలో బిల్లులు తప్పనిసరిగా పొందాలని, వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఐదు నెలల పోరాట ఫలితంగా నేడు రైతులు ప్రైవేట్ కంపెనీల ద్వారా నష్ట పరిహారం పొందుతున్నారని, ఇది చరిత్రలోనే నిలిచిపోతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ పలుసార్లు సమావేశాలు నిర్వహించడమే కాకుండా ప్రైవేట్ కంపెనీలను ఒప్పించడంలో విజయం సాధించ్చారని హర్షం వ్యక్తం చేశారు. పలు ప్రాంతాలలో లారీల సమస్య అధికమైందని సమస్య పరిష్కారం కోసం జిల్లా పోలీసు యంత్రాంగం తో చర్చించడం జరిగిందని, అవసరాలను దృష్టిలో ఉంచుకొని పలువురు మోసానికి గురి చేస్తారని తెలిపారు. దళారీ వ్యవస్థ రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బదులు కావాలని పిలుపు నిచ్చారు. 2019 సంవత్సరంలో రైతులు 2 వేల ఎకరాల మిర్చి పంట కోల్పోగా గత పాలకులు ఏ మాత్రం పట్టించుకోకుండా నేడు తాము చేస్తున్న పని తనాన్ని జీర్ణించుకోని కొందరు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను రైతులను ఎవరు మోసం చేసిన నష్టపరిహారం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఇది రైతులు సాధించిన విజయం అని, ఐదారు నెలలుగా ఈ సమస్య పై పోరాట ఫలితం అని అన్నారు. మల్టీనేషనల్ కంపెనీలతో ఫైట్ చేసి నష్టపరిహారం చెల్లించేలా చూశాం అన్నారు.చాలా కష్టపడి పనిచేశారని కలెక్టర్ దివాకర టి.ఎస్.ని అభినందించారు.ఐదారు కంపెనీల వారందరిని ఒప్పించి నష్టపరిహారం చెల్లించేలా చేశామని, సీడ్ రైతులు కంపెనీలతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనుమతులు ఉన్న కంపెనీలతోనే ఒప్పందాలు చేసుకుని కలిసి పనిచేయాలని అన్నారు. నష్టపోయి ఏ ఒక్క రైతు సూసైడ్ చేసుకోవద్దనీ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అనేక స్కీమ్ లు తెస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ, భరోసా, సన్నాలకు బోనస్ లాంటివి తెచ్చిందని అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దనీ రైతులని మోసం చేసి ఆర్గనైజర్లు బాగా సంపాదించుకున్నారని తెలిపారు. రైతులను మోసం చేసే ఆర్గనైజర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం అని అన్నారు. ఆర్గనైజర్లు రైతులకు డబ్బులు ఇవ్వకుండానే ఇచ్చినట్లు రాసుకున్నారని, అలాంటి దందాలు ఇక మానుకోండి లేదంటే బాగోదనీ హెచ్చరించారు. ఇది ప్రజా ప్రభుత్వం, రైతు ప్రభుత్వం, మంత్రి తుమ్మలకు ఈ ప్రాంతం పై పూర్తి అవగాహన ఉందని,

ఇక్కడ ఆయన చాలా అభివృద్ధి పనులు చేశారనీ కొనియాడారు. ట్రైబల్ ఎమ్మెల్యేలంతా సీఎం ను కలిసి మా ప్రాంతంలో అదనంగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరితే అదనంగా మంజూరు చేశారని అన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయం, రైతు సంక్షేమ కమిటీ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి మాట్లాడుతూ విత్తనం పై రైతుకు హక్కు ఉంటుందని దానిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న వెన్నుముక లాంటి వారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం అదనంగా నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. పలు మండలాల్లో జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి నిపుణుల కమిటీ నియమించి దేశంలోనే మొదటిసారిగా నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, విత్తనాలకు బండగారం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుల సంక్షేమ కమిషన్ సభ్యులు మరికాంతి భవాని, రాములు నాయక్, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్, కె.వి. నర్సింహా రెడ్డి,మాజి ఎంఎల్సి బాల సాని లక్ష్మీనారాయణ, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, అదనపు ఎస్ పి సదానందం, ఆర్డీఓ వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ స్వయం సహాయక సంఘాలు విజయోత్సవ సంబరాలు

### కలెక్టర్ హనుమంతరావు




**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూలై 7.** మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, విజయోత్సవ సంబరాలలో ఉత్సాహంగా పాల్గొనాలని కలెక్టర్ హనుమంతరావు పిలుపునిచ్చారు.సోమవారం ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా, జిల్లా మహిళా సమైక్య ఆధ్వర్యంలో , మహిళా సంఘాల సభ్యుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు .మహిళ సాధికారిత కోసం జూలై 10 నుంచి 16 వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇందిరా మహిళ శక్తి విజయోత్సవ సంబరాలను పండగ వాతావరణంలో నిర్వహించాలి అని సూచించారు. సంబరాల సన్నద్ధత కార్యాచరణ కోసం, జూన్ 8 న అన్ని మండలాలలో మండల సమైక్య సమావేశాలు, 9 వ తేదీన గ్రామ సంఘాలతో సమావేశాలు నిర్వహించాలి అని తెలిపారు.ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాలలో అధిక ప్రాధాన్యత ఇస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా ఆర్థికంగా భాలోపేతం కావాలి అన్నారు.మహిళలకు మొదటి ప్రాధాన్యతలో భాగంగా కోటి మంది మహిళలు కోటీశ్వరులుగా. చేయాలన్న సంకల్పంతో స్వయం సహాయక సంఘాలు అన్ని రంగాలలో ముందు వెళ్తున్నాం అన్నారు సభ్యులకు రుణాలను అందిస్తూ వివిధ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం సహకరిస్తుంది అన్నారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా లబ్ధి పొందిన మహిళలను ఆదర్శంగా తీసుకొని , జిల్లాలలోని మహిళలు ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. కలెక్టరేట్ ప్రాంగణంలో నూతన మహిళా సమైక్య భవనం నిర్మిస్తున్నాం అన్నారు . మహిళా సంఘాల సభ్యులు సంబరాలను గ్రామా లలో విరివిగా వివరించాలి అన్నారు గత సంవత్సరం మహిళా రుణాలు తీసుకోవడం మన జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు మీ గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు కొట్టు కోలేని పరిస్థితి ఉంటే పేదలందరికీ మహిళా సంఘాల తరపున రుణాలు ఇప్పించి ,ఇల్లు కట్టు కునేందుకు చిరకాల కోరిక నెరవేర్చాలన్నారు .త్వరలో మహిళా శక్తి కింద పెట్రోల్ బంక్ లు ఇవ్వనున్నట్లు తెలిపారు. రుణాలను వృధా చేయకుండా వినూత్నంగా ఆలోచించి చిన్న వ్యాపారాలు పెంపొందించు కోవాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా సమైక్య కార్యాలయంలో మొక్కలు నాటి నీరు పోశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమం జిల్లా ప్రణాళిక ప్రకారం లక్ష్యం పూర్తి చేయాలన్నారు .జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా మొక్కలు నాటడం ద్వారా వృక్ష సంపద పెరుగుతుందని, మానవ మనుగడకు మొక్కలు ప్రాణాధారం అని కలెక్టర్ సందేశం ఇచ్చారు . ఇచ్చారు.కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి,జిల్లా విజిలెన్స్ అధికారి ఉపేందర్ రెడ్డి, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి సురేష్ , యం.పి.డి.ఓ ,యం.పి.ఓ, ఏ.పి.ఓ , జిల్లా సమాఖ్య కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు


## దండోరా మాదిగ జాతికి వెలుగుగా మారింది.

### - ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ.



**నల్గొండ జిల్లా తెలంగాణ సేన::** కుల వ్యవస్థ ప్రభావం కారణంగా అంటరానితనానికి గురై అణగారిపోయి చీకట్లో మగ్గుతున్న మాదిగ ప్రజలకు దండోరా ఉద్యమం వెలుగుగా మారిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షత ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి కారుపార్టీ అంబేద్కర్ మాదిగ వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా" "గోవిందు నరేష్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు.అనంతరం మంద కృష్ణ మాదిగ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కోసి పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ " ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆవిర్భవించిన తరువాతనే మాదిగ జాతిలో ఐక్యత, చైతన్యం వచ్చిందని అన్నారు. తలెత్తుకొని జీవిస్తున్నారని అన్నారు.మాదిగలకు ధైర్యంగా కులం పేరును చెప్పుకునే ధైర్యాన్ని ఇచ్చిందని అన్నారు.సమాజంలో మాదిగలకు గుర్తింపు,గౌరవం దండోరా ద్వారానే లభించిందని అన్నారు.మంద కృష్ణ మాదిగ మడమ తిప్పకుండా ముప్పై ఏళ్ళు పోరాటం నడిపించి ఎస్సీ వర్గీకరణను సాధించడం జరిగింది.దాని ద్వారా మాదిగ ప్రజలకు 9% రిజర్వేషన్లు లభించాయని అన్నారు. ఆనాడు అంబేద్కర్ దళితుల కోసం ఏ విధంగా రిజర్వేషన్ సాధించడో నేడు మంద కృష్ణ మాదిగ కూడా మాదిగలకు , ఉపకులాలకు రిజర్వేషన్లను సాధించాడని అన్నారు.అలాగే అనేక సామాజిక పోరాటాలు చేసి అన్ని కులాలలో ఉన్న పేద ప్రజలకు సంక్షేమ పథకాలను సాధించడం జరిగింది.ఆరోగ్యశ్రీ , వికలాంగులు , వృద్ధులు, వితంతువుల పెన్షన్లు మొదలైనవి ఎమ్మార్పీఎస్ పోరాటం చేసి సాధించిందని అన్నారు. మాదిగ కులంతో పాటు అన్ని కులాలు బాగుండాలని కోరుకొని పనిచేస్తున్న ఏకైక సంస్థ కేవలం ఎమ్మార్పీఎస్ మాత్రమేనని అన్నారు .ఇకపై మాదిగల తో పాటు అనగానే వర్గాలకు రావాల్సిన న్యాయమైన హక్కుల కోసం ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బట్ట శ్రీను, బట్ట చిన్న సైదులు మాదిగ, మాచర్ల ప్రతాప్, ఎనుతుల బన్నీ,బట్ట లక్ష్మీనారాయణ, మాగి నాగయ్య,బాకీ వెంకన్న, చింత ధనుంజయ్, వేముల గోపినాథ్, గుండ్లపెల్లి సాయి, గద్దపాటి అరవింద్, దుపెల్లి అశోక్, బొడ్డు నాగరాజ్, వేముల శ్రీకాంత్, బట్ట రఘు,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ షెడ్డులను తొలగించాలి



**ముధోల్:07జూలై(తెలంగాణ సేన న్యూస్) :**మండల కేంద్రమైన ముధోల్ లోని రజక సంఘం స్మశాన వా టికకు అనుకొని ఉన్న అక్రమ షెడ్డులను తొలగించాలని సో మవారం రజక సంఘం సభ్యు లు గ్రామపంచాయతీ ఈవో అన్వర్ ఆలీకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజక స్మశాన వాటికకు వెళ్లే దారిలో షెడ్డు నిర్మాణాలు ఉండడంతో మురుగునీరు చేరి ఇబ్బందుల కు గురవుతున్నామన్నారు. సర్వేనెంబర్ 6లో స్మశాన వా టిక ఉందని దానిని కొందరు వ్యక్తులు అక్రమంగా షెడ్లను వేసి కబ్జా చేశారన్నారు. దీంతో అంత్యక్రియలకు వెళ్లడానికి ఇబ్బందులకు ఎదుర్కొంటు న్నామని పేర్కొన్నారు. అక్రమ షెడ్యూల్ అను తొలగించి వా రిపై కఠిన చర్యలు తీసుకోవాల ని వినతి పత్రంలో పేర్కొన్నా రు. వినతిపత్రం అందజేసిన వారిలో రజక సంఘం సభ్యు లు బాలాజీ, పోతన్న, గోపి, ఎస్. నరేష్, కోట్ల భూమన్న, బన్నెల్లి శ్రీనివాస్,రమేష్, కొట్ల మహేష్ తో పాటు తదితరులున్నారు

## బాల వికాస వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి.



**నెక్కొండ తెలంగాణ సేన :** మండలం వెంకటాపురం గ్రామంలో బాల వికాస వారి సహకారంతో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి గారు ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ నర్సంపేట కోర్ట్ ఏజీపి అడ్వకేట్ బండి శివకుమార్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు చల్ల శ్రీపాల్ రెడ్డి కెవి సుబ్బారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను ఆవుల శ్రీనివాస్ పార్టీ నాయకులు వంగాల బాబు రెడ్లవాడ సొసైటీ వైస్ చైర్మన్ రోజనాల సంపత్ అనిల్ సత్యం సుంకరి వాసు హట్య సురేష్ కొండపల్లి వెంకన్న మల్లం భాస్కర్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### - పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**వేములవాడ,జూలై 07 (తెలంగాణ సేన ప్రతినిధి - అనీష్) :** వేములవాడ మున్సిపల్ విలీన గ్రామం శాత్రాజుపల్లి వార్డు ఎమ్మార్పీఎస్ నాయకులు జెండా ఆవిష్కరించి,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ స్థాపించి 31 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఏబిసిడి వర్గీకరణ సాధించుకున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించుకోవడం జరిగిందన్నారు.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60వ వసంతంలోకి అడుగు పెట్టిన సందర్భంగా పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు బండ మహేందర్, సంఘం అధ్యక్షులు గుడిసె మనోజ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం, కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు సంఘ స్వామి,బీఆర్ఎస్ నాయకులు ఎండి సలీం,గుడిసె పురుషోత్తం, కొమురయ్య, క్రాంతి కుమార్, దోమకొండ మహేందర్,గుడిసె లక్ష్మిరాజం,లింగంపల్లి కిరణ్ వివిధ కుల సంఘుల పెద్దలు,మాదిగ కుల బంధువులు పాల్గొన్నారు.


తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
మంగళవారం 08 - 07 - 2025

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

## – గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 23 ఫిర్యాదులు స్వీకరణ

## – జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్





**రాజన్న సిరిసిల్ల,జూలై 01 (తెలంగాణ సేన ప్రతినిధి - అనీష్)** : ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్ తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి,ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని,పోలీస్ అధికారులు,సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు,ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుందన్నారు.గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# హరితహారంకు పది వసంతాలు

## – మొక్కలు నాటిన బీఆర్ఎస్ నాయకులు.....



**వేములవాడ,జూలై 07 (తెలంగాణ సేన ప్రతినిధి – అనీష్) :** మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రారంభించిన హరిత హారం కార్యక్రమం చేపట్టి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేములవాడ నియోజకవర్గ హరిత సేన కమల్ గౌడ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన బీఆర్ఎస్ నాయకులు.ఈ సందర్భంగా వేములవాడ మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్,మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు మాట్లాడుతూ హరితహారం పది వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో పాల్గొని హరితహారం గుర్తుగా స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి మొక్కలు నాటడం జరిగిందని, పర్యావరణ పరిరక్షణ కోసం కేసిఆర్ పల్లెలు,పట్టణాలు అని తేడా లేకుండా రాష్ట్ర మంతటా కోట్ల మొక్కలు నాటి తెలంగాణ అంతటా పచ్చదనాన్ని తీసుకువచ్చారని,మొక్కలు నాటితేనే సరైన సమయంలో వర్షాలు కురుస్తాయని,భావితరాలకు కూడా మంచి ఆక్సిజన్ అందించవచ్చు అని వారు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఇప్పటి వరకు ఎక్కడ కూడా మొక్కలు నాటలేదని,నర్సరీల్లో ఎక్కడి మొక్కలు అక్కడే ఉన్నాయి అందుకే మేము గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా ఎక్కడ చిన్న మంచి కార్యక్రమం జరిగిన అందులో పాల్గొని వారితో కలిసి హరిత సేన టీమ్ వారు మొక్కలు నటిపిస్తున్నారని ఇది మంచి పరిణయం ఇలాగే మేము కూడా ఏదైనా సందర్భంలో కాని మా వంతుగా హరితహారం గుర్తు చేస్తూ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టి కేసిఆర్ కి కానుకగా అందిస్తాం అని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కందుల క్రాంతి కుమార్,వాసాల శ్రీనివాస్,సిరిగిరి చందు,గోపు గణేష్,బియ్యాల ప్రమోద్, గ్రీన్ హరిత సేన జిల్లా ఇంచార్జ్ కమల్ గౌడ్,వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ నీరటీ కుమార్ టౌన్ ఇన్చార్జ్ సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన యువతికి బార్ అసోసియేషన్ ఘన సన్మానం....

## – ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి అనిల్ జాదవ్





**వేములవాడ,జూలై 07 (తెలంగాణ సేన ప్రతినిధి – అనీష్)** : వేములవాడ పట్టణానికి చెందిన న్యాయవాది సంకేపల్లి జాహ్నవి ఇటీవలే జూనియర్ సివిల్ జడ్జి గా ఎంపికైన సందర్భంగా ఆమెకు వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి అనిల్ జాదవ్ హాజరై జాహ్నవిని అభినందించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వేములవాడ బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాదిని జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కావడం గర్వకారణమని,ఇది ఇతర జూనియర్ న్యాయవాదులకు ప్రేరణనివ్వాలని అభిప్రాయపడ్డారు. న్యాయవాదులు ఎలాంటి సందేహాలు,సలహాలు అవసరమైనా స్వేచ్ఛగా న్యాయమూర్తులను సంప్రదించవచ్చని తెలిపారు.అలాగే జాహ్నవిని ఆదర్శంగా తీసుకుని న్యాయవాదులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్లు జడ్జి వంటి హోదాల్లోకి ఎదగాలని ఆకాంక్షించారు.జాహ్నవి శ్రమకు ఫలితంగా వచ్చిన విజయమని, అందరికి ఇది ఉత్తేజాన్నిచ్చే సంఘటన అని అన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండా రవి, ఉపాధ్యక్షులు జనార్ధన్,కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఇతర న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివాసీల అభివృద్ధికి అన్నీ ఆటంకాలే




ఫిఫ్త్ షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసీల హక్కులు పరిరక్షణకు సంబంధించిన జీవోలు, చట్టాలు సక్రమంగా అమలవడం లేదని వ్యాసం పేర్కొంది. ఐటీడీఏలకు నిధులు మరియు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో సమర్థత తక్కువగా ఉంది. 'ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియా' ఆదివాసీలకు సంబంధించిన భూభాగం. ఆ భూములపై హక్కులన్నీ వారివే. కానీ సదరు భూములకు సంబంధించి గతంలో జారీ అయిన జీవోలు, చట్టాలు ప్రస్తుతం అమలయ్యే పరిస్థితి కన్పించడం లేదు. దీనికి కారణాలు అనేకం. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచీ ఆదివాసీల అభివృద్ధి విషయంలో ఐటీడీఏల క్రియాశీలక పాత్ర తగ్గుతూ వస్తోంది. నిత్యం నీతిసూత్రాలు వల్లించే మేధావులే ఆదివాసీల హక్కులను కాలరాస్తున్నారు! ఫిఫ్త్ షెడ్యూల్ ప్రాంతంలో ఐటీడీఏల ద్వారా 29 శాఖల్లో ఉద్యోగాలను భర్తీ చేయాలి. కానీ ఈ నిబంధన అమలుకు నోచుకోవడం లేదు. స్థానిక యువత వంద శాతం రిజర్వేషన్లు పొందుతున్నారని చెబుతూ జీవో 3ను ఎత్తివేశారు. దీంతో ఆదివాసీ విద్యార్థుల జీవితాలు అగాధంలోకి నెట్టివేయబడ్డాయి. గతంలో ఐటీడీఏలకు వందల కోట్ల రూపాయల ఫండ్స్ వచ్చేవి, కానీ నేడు ఆ పరిస్థితి కనబడడం లేదు. నాటికీ నేటికీ ఇంత వ్యత్యాసం ఎందుకు?! మైదాన ప్రాంత ప్రజలతో పోలిస్తే ఆదివాసీలు ఎంతో వెనుకబడి ఉన్నారు. స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా ఆదివాసీలకు సంబంధించిన జీవోలు, చట్టాల అమలుపై ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. దీంతో ఆదివాసీల అభివృద్ధి కుంటుపడుతోంది. ఇప్పటికైనా ఫిఫ్త్ షెడ్యూల్ ప్రాంతపు ప్రజాప్రతినిధులు మేల్కొని ఐటీడీఏలకు నిధులు మంజూరు చేయించాలి. ట్రైబల్ అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేయాలి. ఐటీడీఏకు మళ్లీ జవసత్వాలు అందించాలి. ఆదివాసీ చట్టాలకు అనుగుణంగా యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు చొరవ చూపాల్సిన అవసరం ఉంది.

# ఖరీఫ్ ప్రణాళిక ఏదీ



కోటిన్నర ఎకరాల సాగు భూమి, 60 లక్షల మంది రైతులు ఉన్న ఒక రాష్ట్రానికి సమగ్ర వ్యవసాయ విధానమే ఇప్పటి వరకూ లేదని మీకు తెలుసా? బహుళ పంటలు పండే నేలలున్న ఒక రాష్ట్రం మోనో క్రాపింగ్ వైపు పరుగులు తీస్తుందనీబీ రాష్ట్రానికి అవసరమైన అనేక వ్యవసాయ ఉత్పత్తులను ఇతర దేశాల నుండీ, ఇతర రాష్ట్రాల నుండీ దిగుమతి చేసుకుంటున్నదనీ మీకు తెలుసా? దేశం మొత్తంలో గత ఐదేళ్లుగా సమగ్ర పంటల బీమా పథకం అమలు చేయని ఏకైక రాష్ట్రం, గత నాలుగేళ్లుగా వ్యవసాయ శాఖ వార్షిక ప్రణాళిక కూడా విడుదల చేయని రాష్ట్రం ఏదో మీకు తెలుసా? మొత్తం సాగుదారులలో 36 శాతం కౌలు రైతులే ఉన్న రాష్ట్రం ఏదో మీకు తెలుసా? వీటన్నిటికీ ఒకే జవాబు: తెలంగాణ! ఈ సారి నైరుతి ఋతుపవనాలు పది రోజుల ముందుగానే రాష్ట్రానికి వచ్చేశాయి. చాలా జిల్లాలలో వానలు కురుస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మొత్తంగా వ్యవసాయ రంగంపై దృష్టి సారించాల్సిన సందర్భం ఇది. కానీ జరుగుతున్నది గమనిస్తే ప్రభుత్వం, ముఖ్యంగా వ్యవసాయశాఖ పనితీరు అంచనాలకు అనుగుణంగా లేదు. గత ప్రభుత్వ పాలనా నిర్వాకాల వల్ల రాష్ట్రానికి నిధుల కొరత ఎంతైనా ఉండవచ్చు. కానీ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కూడా పరిస్థితులు బేరీజు వేయకుండా, ప్రాధాన్యతలు నిర్ణయించుకోకుండా ముందుకు సాగుతున్నది. వృద్ధ, ఒంటరి, వితంతు, బీడీ కార్మిక మహిళలకు, రైతు ఆత్మహత్య బాధిత కుటుంబాల మహిళలకు ఆసరా పెన్షన్లు ఇవ్వడానికి నిధుల కొరత ఎదుర్కొంటున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ అందాల సుందరి ఎంపిక పోటీలను మాత్రం ధూమ్ ధామ్‌గా నిర్వహించింది. ఫలితంగా ఆరోపణలు, విమర్శలు తప్ప ఈ ప్రభుత్వం సాధించిందేమిటి? 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటిసారి ఈ రబీ సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహాయంగా అందిస్తున్న ఎకరానికి రూ.6వేల సహాయం కూడా ఇప్పటికీ అనేకమంది రైతులకు అందనేలేదు. రైతు భరోసా పెట్టుబడి సహాయం కౌలు రైతులకు కూడా అందిస్తామని ఇచ్చిన హామీ అసలు అమలుకు నోచుకోలేదు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఇరవై రోజులు పనిచేసి ఉండాలన్న నిబంధన వల్ల, భూమిలేని వ్యవసాయ కూలీలందరికీ కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందనేలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఈ రబీ సీజన్‌లో కూడా ధాన్యం కొనుగోలు చేస్తున్నా, రైతులు తెచ్చిన ధాన్యానికి కనీస మద్దతు ధర మాత్రమే చెల్లిస్తున్నది తప్ప, రైతులకు హామీ ఇచ్చిన విధంగా సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇప్పటికీ ఒక్కరికీ వేయలేదు. రబీ సీజన్‌లో వరిని ప్రోత్సహించడం మంచిది కాదని రైతు స్వరాజ్య వేదిక, ఇంకా ఇతర నిపుణులు స్పష్టంగా చెప్పినా ప్రభుత్వం ముందుకే వెళ్ళింది. ఫలితంగా ఈ సీజన్‌లో సన్న ధాన్యం సాగు భారీగా పెరిగిపోయింది. ఈ సీజన్‌లోనూ ప్రభుత్వం ధాన్యం సేకరణ చేస్తుంది కానీ, బోనస్ చెల్లించడం లేదు. ఇందుకు కారణం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడమే. ఈ విషయం కూడా మేము ఆ రోజే స్పష్టంగా ప్రకటించాం. వరికి బదులుగా ఇతర పంటలకు బోనస్ చెల్లించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశాం. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. మేము హెచ్చరించిన విధంగానే ఇప్పుడు జరిగింది. వరి సాగు చేసిన రైతులు, భూగర్భ జలాలు ఎండిపోయి, పంటలు ఎండిపోయి నష్టపోయారు. ఇప్పుడు అకాల వర్షాలతో పంటలు తడిచి నష్టపోతున్నారు. బోనస్ కూడా అందడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 ఖరీఫ్ నుండీ రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కొన్ని పంటలకు వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం అమలును నిలిపి వేసింది. ఫలితంగా ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు పరిహారం అందుతుందన్న భరోసా లేకుండా పోయింది. 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తన అభయ హస్తం మేనిఫెస్టోలో రాష్ట్రంలో అన్ని పంటలు కవర్ అయ్యేలా సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చింది. పైగా రైతులు చెల్లించాల్సిన పంటల బీమా ప్రీమియం కూడా తానే చెల్లిస్తానని హామీ ఇచ్చింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 2024 ఖరీఫ్, 2024-2025 రబీ సీజన్‌లలో పంటల బీమా పథకాన్ని అమలు చేయలేదు. ఈ సీజన్‌లో పంటల బీమా పథకం అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని మీడియాలో వార్తలు వచ్చాయి గానీ, పంటల బీమా పథకానికి సంబంధించిన నోటిఫికేషన్ రాష్ట్ర వ్యవసాయశాఖ ఇప్పటి వరకూ విడుదల చేయలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయశాఖ వెంటనే పంటల బీమా పథకం నోటిఫికేషన్ విడుదల చేయాలి. కౌలు రైతులకు కూడా పంటల బీమా పథకాన్ని అమలు చేయాలి. రైతులు జులై 31 వరకూ పంటల బీమా పథకంలో నమోదు చేసుకునే అవకాశం ఉంటుంది కనుక, రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులు, పోడు రైతులు, అసైన్డ్ రైతులతో సహా, వాస్తవ సాగుదారుల పేర్లు ఈ ఖరీఫ్ సీజన్‌లో నమోదు చేసి, వారికి పంటల బీమా పథకం వర్తించేలా చేయాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత పదహారు నెలల్లో భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు మూడు సందర్భాలలో ఎకరానికి రూ.10వేల పరిహారం చెల్లించినా, ఆ పరిహారం కూడా వ్యవసాయం చేయని భూ యజమానులకు అందింది తప్ప, సాగు చేసి నష్టపోయిన కౌలు రైతులకు అందలేదు. ఈ అన్యాయాన్ని సరిచేయాలి. కౌలు రైతుల గుర్తింపుపై ప్రభుత్వంలోనూ బయటా చాలా చర్చలు జరుగుతున్నప్పటికీ, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా కౌలు రైతులకు ఇచ్చిన హామీలు అమలు కాలేదు. మంత్రులు నిర్వహించిన జిల్లాల ప్రజాభిప్రాయ సేకరణలో కూడా కౌలు రైతులను గుర్తించి వారికి సహాయం చేయాలని ఎక్కువమంది భావించినా ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో కౌలు రైతుల గుర్తింపుపై తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ మే 12వ తేదీన ప్రత్యేక చర్చా సమావేశం ఏర్పాటు చేసింది. కౌలు రైతులను గుర్తించి, వారికి ప్రభుత్వ పథకాలు, బ్యాంకు రుణాలు అందించనంత వరకు తెలంగాణలో రైతు ఆత్మహత్యలు ఆగవు. ప్రభుత్వం వ్యవసాయం కోసం ఖర్చు పెడుతున్న వేలకోట్ల రూపాయలకు సరైన ఫలితం రావాలంటే ఆ పథకాలు వాస్తవంగా సాగు చేస్తున్నవారికి అందాలి. ఈ ఖరీఫ్ సీజన్ నుండే 2011 భూ అధీకృత సాగుదారుల చట్టం అమలు చేసి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చే ప్రక్రియ తప్పక మొదలుపెట్టాలి. 2011 చట్టంలో కొన్ని మార్పులు చేసి మెరుగుపరిచే అవకాశం ఉంది కానీ, దానికి కొన్ని నెలల సమయం కనీసంగా అవసరం అవుతుంది. అప్పటి వరకు కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోతే, 2025%-%26 సంవత్సరం కూడా కౌలు రైతులకు ఎటువంటి మేలు జరగదు. ఉన్న చట్టాన్ని అమలు చేసేందుకు రెవెన్యూ యంత్రాంగం వెంటనే పూనుకోవాలి. గుర్తింపు కార్డు పొందిన కౌలు రైతులను, భూమి లేని వ్యవసాయ కూలీలను కూడా రైతు బీమా పథకంలో నమోదు చేసి, 2025 ఆగస్టు 15 నుండి వారిని కూడా రైతు బీమా పరిధిలోకి తేవాలి.


# తెలంగాణ పోరాట ఖ్యాతి.. మసకబారొద్దు



రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో జరిగిన తెలంగాణ రైతాంగ పోరాటాలు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాయి. కానీ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి దశాబ్దం గడిచినా, సమాన అభివృద్ధి లక్ష్యం ఇంకా నెరవేరలేదు. 'చరిత్ర మనకు బోధిస్తుంది, సంస్కృతి మనలను ఏకం చేస్తుంది, పోరాటమే మన భవిష్యత్తును నిర్మిస్తుంది, అందుకే పోరాటం ఒక్క రోజు ఫలితం కోసం కారాదు, శాశ్వత స్వేచ్ఛ కోసమై ఉండాలి' అన్న నినాదంతో దోపిడీ, పీడనలపై ఎనభై ఏళ్ల క్రితమే తెలంగాణ రైతాంగాన్ని ఐక్యం చేసి విముక్తి మార్గాన్ని చూపిన సేనాని రావి నారాయణరెడ్డి. ఆయన పోరాట స్ఫూర్తితో సాదాసీదా కూలి జనం ఒక్కటై నిజాం రాజుపై చేసిన పోరాటంతో భూస్వాములు పట్టణాలకు పోయారు, జాగిర్దారీ విధానం రద్దయ్యింది, భూస్వాముల భూకేంద్రీకరణ రద్దయింది. అన్నింటికీ మించి తెలంగాణ రైతుబిడ్డలకు ఆత్మగౌరవంతో కూడిన స్వేచ్ఛ లభించింది. బక్క రైతుల సాయుధ రైతాంగ పోరాటం తెలంగాణలో ప్రజారాజ్యం ఏర్పాటుకు దారి చూపింది. అనేక రక్షణలు, హామీలు అమల్లోకి వచ్చాయి. కానీ భారత యూనియన్‌లో విలీనమైన ఇరవై ఏళ్లలోనే మళ్లీ వివక్ష రూపం మారింది, దోపిడీ విధానం మారింది. దీంతో కడుపు మండిన విద్యార్థి, యువజనులు మా ఉద్యోగాలు మాకే కావాలంటూ మళ్లీ తుపాకీ గుళ్లకు ఎదురు నిలిచారు. అనేక వందల ప్రాణాలు పోయాయి. ఉద్యమం తర్వాత రాష్ట్రం రాలేదు కానీ, మళ్లీ అనేక హామీలు, నిధులు, రక్షణలు వచ్చాయి. ఇరవై ఏళ్లు గడిచే సరికి మళ్లీ తెలంగాణలో అసంతృప్తి, ఆందోళనలే. నీళ్లు, నిధులు, నియామకాల కోసం ప్రత్యేక రాష్ట్రమే ఈ మారు ఎజెండా అయింది. ఎట్టకేలకు 2014 జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించింది. అన్ని సమస్యలకు ఒక్కటే పరిష్కారం అన్నట్లుగా తెలంగాణ శకం ప్రారంభమై అప్పుడే ఒక దశాబ్దం గడిచిపోయింది. నీళ్లు, నిధులు, నియామకాల్లో ఇంకా జనం ఆశించిన లక్ష్యాలు సాకారం కాలేదు. పలు చోట్ల లక్ష్యాలు దారితప్పిపోయాయి. అందుకు కారణం అన్నింటా మితిమీరిన రాజకీయ జోక్యం, తెలంగాణకు ఏం కావాలన్న దిశా నిర్దేశంలో నెలకొన్న అయోమయం. అందుకే చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోకుండా బలమైన భవిష్యత్తు నిర్మితం కాబోదన్న అంశం మరోసారి రుజువు అయింది. అందుకే అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధి నినాదంతో ఏర్పడ రాష్ట్రంలో ఇంకా వెనకబడిన ప్రాంతాలు మరింత వెనకబడుతుంటే, రాజకీయ బలం ఉన్న నాయకుల ప్రాంతాలకే నీళ్లు, నిధులు పరుగులు పెడుతున్నాయి. అన్ని ప్రాంతాల్లో సమానాభివృద్ధి అనే అంశం నినాదంగానే మారిపోతున్నది. ఈ రకమైన విధానం తెలంగాణకు ఏ విధంగానూ మంచిది కాదు. నాడు నిజాం హయాంలో డెమాక్రటిక్‌గా కనిపించేందుకు ఒక లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉన్నా, అందులో సభ్యులంతా జాగిర్దార్ల ప్రతినిధుల నుంచే వచ్చేవారు. పేరుకు లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉన్నా, నిర్ణయాధికారమంతా నిజాందే. ఆయన నిర్ణయాలను ప్రధానమంత్రి తూ.చ తప్పకుండా అమలు చేసేవారు. ఎలాంటి ప్రజాభిప్రాయం, మేధోమథనం లేకుండానే నిజాం నోటి నుంచి ఆ క్షణానికి ఏం మాట వస్తే అదే ఫర్మానాగా వచ్చేది. అవి రాజ్య అభివృద్ధి, సంక్షేమం కంటే, నిజాం సంపదను, హోదాను పెంచేవిగానే ఉండేవి. అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ తెలంగాణ ప్రజలు ఆకలి, అవసరాల కంటే ఆత్మగౌరవానికి ప్రాధాన్యతనిస్తారు. ఆత్మగౌరవానికి భిన్నంగా పాలన మారితే, ఎదురుగా ఎవరున్నారని చూడకుండా పిడికిలెత్తి పోరాట పంథాను ఎంచుకోవటం కొత్తేమీ కాదు. అలా ఎంచుకున్నవే 1946 రైతాంగ పోరాటం, 1968 తొలిదశ తెలంగాణ ఉద్యమం, 1997 తెలంగాణ మలి దశ ఉద్యమాలు. ఈ మూడు పోరాటాల్లో తెలంగాణ రైతులు, యువకుల ఆత్మబలిదానాలే కొత్త చరిత్రకు మైలురాయిగా నిలిచాయి. తెలంగాణను దోపిడీ, పీడనలు కమ్ముకున్న ప్రతి సమయంలోనూ రైతాంగ, విద్యార్థి, యువజన ఉద్యమాలు, విముక్తి ఉద్యమాలు వేగుచుక్కలై నిలిచాయి. అందుకే తెలంగాణ ఆత్మగౌరవాన్ని తక్కువగా అంచనా వేయొద్దు. అమరుల త్యాగ స్ఫూర్తిని రేపటి తరానికి అందించేలా పోరాట వీరుల చరిత్రను పాఠ్యాంశాలుగా చేర్చాలి. వారి పేర్లతో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలి. ముఖ్యంగా సాయుధ పోరాటంతో పాటు పార్లమెంటరీ పోరాటంలోనూ తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన ఆరిపోని వెలుగు కిరణం రావి నారాయణరెడ్డి సహా మూడు దశల పోరాటాల్లో పాల్గొన్న వీరుల ఖ్యాతి, లక్ష్యాలు మసకబారకుండా చూడాల్సిన అవసరం ప్రభుత్వం, ప్రజా ఉద్యమ సంస్థలు, రాజకీయ పక్షాలపై ఉంది.

# పాక్‌కు సింధు జలాలు ఇంకానా





భారత ప్రభుత్వం పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులకు ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' నిర్వహించి దేశ భద్రతను చాటుకుంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసి, భారతీయుల నీటి హక్కులకు ప్రాధాన్యత ఇచ్చింది. భారతదేశ సమగ్రతను, భారతీయుల ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'.. మన సైనిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది. ఏప్రిల్ 22న పహల్గాంలో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల ఉన్మాదానికి ప్రతీకారంగా.. మే 7వ తేదీ తెల్లవారుజామున (6వ తేదీ అర్ధరాత్రి తర్వాత), 9వ తేదీన పాకిస్థాన్‌లోని ఉగ్రవాద కేంద్రాలు లక్ష్యంగా సంధించిన మిసైళ్లు, పాక్ సైనిక స్థావరాలపై జరిపిన మెరుపుదాడులకు యావత్ ప్రపంచం సాక్షీభూతంగా నిలిచింది. 'ఆపరేషన్ సిందూర్' విషయంలో భారతదేశం చూపించిన పరిపక్వతకు, స్పష్టతకు యావత్ ప్రపంచం జేజేలు పలికింది. బ్రహ్మోస్, స్కాల్ప్ మిసైళ్లను వాడుతూ.. ఎస్400, ఆకాశ్ ద్వారా వైమానిక రక్షణ వ్యవస్థతో స్వీయరక్షణ చేసుకుంది. పహల్గాం ఘటన జరిగిన మూడురోజుల లోపే సింధుజలాల ఒప్పందాన్ని నిలిపేస్తున్నట్లు భారతదేశం చాలా స్పష్టంగా తెలియజేసింది, కఠినంగా వ్యవహరించింది. 'ఆపరేషన్ సిందూర్'కు తాత్కాలిక విరామం ఇస్తూ.. కాల్పుల విరమణకు అంగీకరించిన సందర్భంలోనూ 'సింధు జలాల ఒప్పందం' నిలుపుదలపై యథాతథస్థితిని కొనసాగించింది. 1965, 1971 (బంగ్లాదేశ్ ఏర్పాటు సందర్భంగా), 1999 (కార్గిల్), 2001 (పార్లమెంటుపై దాడి), 2008 (ముంబైపై ఉగ్రదాడి), 2016 (యురీ), 2019 (పుల్వామా) ఘటనల సందర్భంలోనూ భారత్, పాక్ మధ్య తీవ్రస్థాయిలో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నప్పటికీ సింధునదీ జలాల ఒప్పందంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కానీ పహల్గాం ఉగ్రదాడి తర్వాత, దేశవ్యాప్తంగా ఉద్విగ్న వాతావరణం నెలకొనడం, ఇరుదేశాల మధ్య సంబంధాలు పూర్తిగా క్షీణించిన సందర్భంలో మోదీ సర్కారు సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తూ గొప్ప నిర్ణయం తీసుకుంది. భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందిన తొలినాళ్లలో జరిగిన ఓ చారిత్రక తప్పిదమే ఈ సింధు జలాల ఒప్పందం. నాటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, నాటి పాక్ అధ్యక్షుడు జనరల్ అయూబ్ ఖాన్ 19 సెప్టెంబర్ 1960లో సద్భావనాపూర్వక ఒప్పందంగా దీనిపై సంతకాలు చేశారు. సింధు జలాల ఒప్పందం (ఇండస్ వాటర్ ట్రీటీ)లో భాగంగా.. సింధు నది, దాని అయిదు ఉప నదుల జలాల్లో.. 80 శాతం పాకిస్థాన్, 20 శాతం భారత్ వినియోగించుకోవాలి. పాకిస్థాన్‌కు సింహభాగం నీటిని అప్పగిస్తున్నందుకు బదులుగా రావి, బియాస్, సట్లేజ్ నదుల నీటిని భారత్, సింధు, జీలం, చీనాబ్ నదుల నీటిని పాకిస్థాన్ వినియోగించుకోవాలని ఒప్పందంలో పేర్కొన్నారు. రావి, బియాస్, సట్లేజ్ నదుల నీటిని భారత్ వాడుకుంటున్నందున.. పాకిస్థాన్ భూభాగంలో ఈ నదీ పరివాహక ప్రాంతంలో జీలం, సింధు, చీనాబ్ నదులకు లింక్ కెనాళ్ల నిర్మాణ ఖర్చులుగా రూ.83.3 కోట్లను భారతదేశం భరించాలని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇది రూ.8వేల కోట్లతో సమానం. ఆ తర్వాత ప్రపంచ బ్యాంకు జోక్యంతో పాకిస్థాన్‌కు మరో రూ.400 కోట్ల నిధులు అందాయి. అదే సమయంలో భారతదేశం.. కెనాళ్ల నిర్మాణానికి రూ.100 కోట్ల సొంత నిధులను ఖర్చు చేసుకోవాలని ఒప్పందంలో పేర్కొన్నారు. ఇందుకోసం భారత్‌కు ప్రపంచబ్యాంకు కేవలం రూ.30కోట్ల నిధులను ఇచ్చింది. అది కూడా రుణంగానే. ఈ ఒప్పందం పాకిస్థాన్‌కు అనుకూలంగా ఎంత ఏకపక్షంగా సాగిందో చెప్పేందుకు ఇదొక ఉదాహరణ మాత్రమే. ఈ ఒప్పందంపై నెహ్రూ సంతకం చేయడంపై అప్పుడే కాంగ్రెస్ నాయకులతో పాటు దేశవ్యాప్తంగా బహిరంగంగా అసంతృప్తి వ్యక్తమైంది. 30 నవంబర్, 1960 నాడు.. సింధుజలాల ఒప్పందంపై పార్లమెంటులో చర్చ సందర్భంగా.. కాంగ్రెస్ ఎంపీ హరీశ్‌చంద్ర మాథుర్ మాట్లాడుతూ.. టైమ్స్ ఆఫ్ ఇండియాలో వచ్చిన కథనాన్ని ప్రస్తావిస్తూ.. 'ఈ ఒప్పందంలోని ప్రతి అంశం వివాదాస్పదమే. పాకిస్థాన్ ఆకాంక్షలను పూర్తి చేసేందుకు భారతదేశం తన ప్రయోజనాలను పణంగా పెట్టి మరీ డబ్బులు వెచ్చిస్తోంది' అని గుర్తు చేశారు. నాటి వాస్తవ పరిస్థితిని హరీశ్‌చంద్ర మాథుర్ మాటలు కళ్లకు కట్టినట్లు చూపిస్తున్నాయి. దీనికితోడు భారత్, పాకిస్థాన్, ప్రపంచ బ్యాంకు మధ్య జరిగిన ఈ త్రైపాక్షిక ఒప్పందానికి భారతదేశమే చాలా రాయితీలు ఇచ్చింది. అందుకు ప్రతిఫలంగా మనకేమీ దక్కలేదు. ఇది సింధునదీ జలాల ఒప్పందంలో భారతదేశానికి జరిగిన తీవ్రమైన అన్యాయం. ఇదే భావన.. నాడు పార్టీలకు అతీతంగా ప్రతి పార్లమెంటు సభ్యుడు ఎలుగెత్తి చాటారు. ఈ ఒప్పందం కారణంగా రాజస్థాన్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగింది. అయినా, నెహ్రూ దీన్ని పెద్దగా పట్టించుకోలేదు సరికదా, బకెట్ నీళ్లకోసం రాద్ధాంతం చేస్తున్నారంటూ వ్యంగ్యంగా మాట్లాడారు. అయినా ఎంపీలెవరూ వెనక్కు తగ్గకపోవడంతో, ఈ విమర్శల దాడిని తట్టుకునేందుకు, జపాన్ యువరాజు యువరాణి భారత పర్యటనకు వస్తున్నారని, వారికి స్వాగతం పలికేందుకు వెళ్తున్నానని చెప్పి నెహ్రూ తప్పించుకున్నారు. తీవ్రమైన గందరగోళం మధ్య నెహ్రూ పార్లమెంటు నుంచి నిష్క్రమించిన తర్వాత అటల్ బిహారీ వాజపేయి నాటి కేంద్ర ప్రభుత్వ తీరును ఎండగడుతూ ప్రసంగించారు. ఈ ఒప్పందంపై సంతకం చేసిన తర్వాత పాకిస్థాన్ అధ్యక్షుడు మాట్లాడుతూ 'సింధుతో పాటుగా రావి, సట్లేజ్, బియాస్, జీలం, చీనాబ్ నదీతీరాల ఉమ్మడి తనిఖీ విధానానికి భారత్ అంగీకరించడం ద్వారా పాకిస్థాన్ ఒత్తిడికి తలొగ్గింది. చీనాబ్, జీలం నదుల ఎగువ ప్రాంతంపై (భారత భూభాగంలో) ఉమ్మడి నియంత్రణకు అంగీకరించడం అంటే, ఈ ప్రాంతంపై ఇరు దేశాలకు హక్కు ఉంటుందని అంగీకరించడమేనని అర్థం' అని పేర్కొన్న విషయాన్ని గుర్తుచేశారు. దీనికి నెహ్రూ ఇచ్చిన సమాధానంపై వాజపేయి సంతృప్తి చెందలేదు. దీనికి సమాధానంగా.. 'రెండు దాయాది దేశాల మధ్య సత్సంబంధాలను, స్నేహాన్ని ఏర్పర్చాలని భావిస్తే.. ఇలా సింధునదీ జలాల ఒప్పందం విషయంలో మన ప్రయోజనాలను తాకట్టుపెట్టేలా వ్యవహరించడం సరికాదు. పాకిస్థాన్ తప్పుగా మాట్లాడినా, అక్రమ డిమాండ్లను ముందుపెట్టినా నిర్ద్వంద్వంగా వ్యతిరేకించాల్సిందే' అని వాజపేయి స్పష్టం చేశారు. ఇది జరిగిన ఆరున్నర దశాబ్దాల తర్వాత.. ఇవాళ సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలని నిర్ణయం తీసుకోవడం ఓ చారిత్రక ఘట్టంగా నిలిచిపోనుంది. ఈ సందర్భంగా భారతదేశం ఇచ్చిన ప్రతిస్పందన.. ఒప్పందాన్ని సంపూర్తిగా గౌరవించినట్లుగా ఉంది. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం ద్వారా భారతదేశం నమ్మకాన్ని పాకిస్థాన్ వమ్ముచేసింది. దేశ భద్రతను, దేశ సమగ్రతను సవాల్ చేసేలా వ్యవహరిస్తే.. ఇచ్చే సమాధానం కూడా అదే స్థాయిలో ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక్క పాకిస్థాన్‌కే కాదు.. యావత్ ప్రపంచానికి స్పష్టమైన సందేశాన్నిచ్చారు. 'రక్తం, నీరు కలిసి ప్రవహించవు' అని భారతదేశం ఆలోచనలను కుండబద్దలు కొట్టారు. భారతదేశ ప్రజల అవసరాలకు, వ్యవసాయ, నీటిపారుదల అవసరాలకు అనుగుణంగా.. ఇకపై మన దేశం సింధు జలాలను వినియోగించుకుంటుందని స్పష్టం చేశారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు తగ్గట్లుగా.. మన అవసరాలకు, దేశాభివృద్ధికి ప్రాధాన్యతగా నిర్దేశించుకునే సింధు జలాల ఒప్పందం నిలిపివేత నిర్ణయం తీసుకున్నారు. దీనిపై గతంలో చాలాసార్లు ప్రభుత్వాలు ఆలోచన చేశాయి. ముంబై దాడుల సందర్భంలోనూ.. సింధుజలాల ఒప్పందాన్ని రద్దుచేయాలనే డిమాండ్ వినిపించింది. కానీ అప్పటి ప్రభుత్వం స్పందించలేదు. ఈసారి భారత ప్రభుత్వం దేశ ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుంటూ.. రెండో ఆలోచనకు తావులేకుండా ఈ ఒప్పందాన్ని నిలిపివేసింది. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని యావద్భారతం ముక్తకంఠంతో ఆమోదం తెలిపింది. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తీసుకునే ఎంతటి కఠినమైన నిర్ణయానికైనా భారత ప్రజల మద్దతు ఉంటుందని మరోసారి నిరూపితమైంది.

# రోజ్‌మేరీతో ఇన్ని లాభాలా ఆరోగ్యానికి బూస్ట్,

# జుట్టు, చర్మం అందం రెట్టింపు






సెలబ్రిటీల మెరిసే చర్మం రహస్యం బయటపడింది. ఈ నూనెను ఉపయోగించడం వల్ల మీ చర్మం కూడా ప్రకాశవంతంగా ఉంటుంది. చాలా మంది బాలీవుడ్ నటీమణులు రోజ్మేరీ ఆయిల్ ను ఉపయోగిస్తారని తెలిసింది. తద్వారా ఎంత మేకప్ వేసుకున్నా వారి చర్మం ఎల్లప్పుడూ తాజాగా, స్పష్టంగా ఉంటుందని చెబుతున్నారు. మీరు రోజ్మేరీ నూనెను మీ ముఖం మీద, మీ జుట్టుకు కూడా ఉపయోగించవచ్చు అంటున్నారు బ్యూటీషియన్లు. రోజ్మేరి ఆయిల్ ఉపయోగాలేంటో ఇక్కడ తెలుసుకుందాం... ఈ ఆయిల్ జుట్టు వృద్ధికి సహాయం చేస్తుంది. వెంట్రుకల మొదల నుంచి.. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఈ ఆయిల్ని రోజు స్ప్రే లాగా ముందర చుట్టు దగ్గర స్ప్రే చేసుకోవడం ద్వారా.. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఈ ఆయిల్.. జుట్టుకు నిగారింపు, బలాన్ని ఇస్తుంది. రోజ్ మేరీ ఆయిల్‌ను కొబ్బరినూనెలో కలిపి వారానికి 3 సార్లు తలకి మసాజ్ చేసుకోవచ్చు. 30 నిమిషాల తర్వాత షాంపూ చేయాలి. లేదంటే స్ప్రే లాగా రోజు కొద్దిగా స్ప్రే చేసుకోవచ్చు. ఈ ఆయిల్ జుట్టు వృద్ధికి సహాయం చేస్తుంది. వెంట్రుకల మొదల నుంచి.. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఈ ఆయిల్ని రోజు స్ప్రే లాగా ముందర చుట్టు దగ్గర స్ప్రే చేసుకోవడం ద్వారా.. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఈ ఆయిల్.. జుట్టుకు నిగారింపు, బలాన్ని ఇస్తుంది. రోజ్ మేరీ ఆయిల్‌ను కొబ్బరినూనెలో కలిపి వారానికి 3 సార్లు తలకి మసాజ్ చేసుకోవచ్చు. 30 నిమిషాల తర్వాత షాంపూ చేయాలి. లేదంటే స్ప్రే లాగా రోజు కొద్దిగా స్ప్రే చేసుకోవచ్చు.

**1 / 5**


రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని కాలుష్యం, దుమ్ము నుండి రక్షిస్తాయి. ఇవి ముఖంపై గీతలు, మచ్చలను దూరం చేస్తాయి. మీ ముఖం మీద మొటిమలు ఉంటే రోజ్మేరీ ఆయిల్ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మీ ముఖ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. ముఖం మీద మొటిమలను నివారిస్తుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని కాలుష్యం, దుమ్ము నుండి రక్షిస్తాయి. ఇవి ముఖంపై గీతలు, మచ్చలను దూరం చేస్తాయి. మీ ముఖం మీద మొటిమలు ఉంటే రోజ్మేరీ ఆయిల్ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మీ ముఖ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. ముఖం మీద మొటిమలను నివారిస్తుంది.

**2 / 5**

ఇది మీ ముఖంపై ఉన్న రంధ్రాలను తగ్గిస్తుంది. ఇది మీ చర్మాన్ని పరిపూర్ణంగా ఉంచుతుంది. రోజ్మేరీ నూనెలో కళ్ళ కింద వాపు, నల్లటి వలయాలను తగ్గించే లక్షణాలు ఉన్నాయి. మీ చర్మాన్ని మృదువుగా చేస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంలో ఎరుపును తగ్గించి చర్మాన్ని రక్షిస్తాయి. ఇది మీ ముఖంపై ఉన్న రంధ్రాలను తగ్గిస్తుంది. ఇది మీ చర్మాన్ని పరిపూర్ణంగా ఉంచుతుంది. రోజ్మేరీ నూనెలో కళ్ళ కింద వాపు, నల్లటి వలయాలను తగ్గించే లక్షణాలు ఉన్నాయి. మీ చర్మాన్ని మృదువుగా చేస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంలో ఎరుపును తగ్గించి చర్మాన్ని రక్షిస్తాయి.

**3 / 5**

ఇది ఇతర దీర్ఘకాలిక దుర్వాసనను తొలగించే యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. రోజ్మేరీ మొక్క మెదడు ఆరోగ్యానికి మంచిది. దీని వాడకం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. చురుకుదనం, తెలివితేటలు, మంచి కంటి చూపును ప్రోత్సహిస్తుంది. ఇది ఇతర దీర్ఘకాలిక దుర్వాసనను



తొలగించే యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. రోజ్మేరీ మొక్క మెదడు ఆరోగ్యానికి మంచిది. దీని వాడకం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. చురుకుదనం, తెలివితేటలు, మంచి కంటి చూపును ప్రోత్సహిస్తుంది.

4 / 5

రోజ్మేరీని ఉపయోగించడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఇది ఆందోళన లేదా ఒత్తిడి హార్మోన్ల అసమతుల్యతతో బాధపడేవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. ఇది తల చర్మం దురద, మంట లేదా ఎరుపుదనాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది తలలో రక్త ప్రసరణను ప్రోత్సహిస్తుంది, తద్వారా జుట్టు బలంగా మారుతుంది. రోజ్మేరీని ఉపయోగించడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. ఇది ఆందోళన లేదా ఒత్తిడి హార్మోన్ల అసమతుల్యతతో బాధపడేవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. రోజ్మేరీ నూనెలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. ఇది తల చర్మం దురద, మంట లేదా ఎరుపుదనాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది తలలో రక్త ప్రసరణను ప్రోత్సహిస్తుంది, తద్వారా జుట్టు బలంగా మారుతుంది

## ఉదయాన్నే ఈ 3 లక్షణాలు కనిపిస్తున్నాయా..?

# వామ్మో.. పెను ప్రమాదంలో పడుతున్నట్లే..

మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటం అనేది ఒక సాధారణ సమస్య.. అయితే దాని లక్షణాలు చాలా బాధాకరంగా ఉంటాయి. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే, నడుము దిగువ భాగంలో లేదా పొత్తికడుపులో తీవ్రమైన నొప్పి, మూత్రంలో మంట, అవరోధం, వాంతులు, వికారం మొదలైన లక్షణాలు కనిపిస్తాయి. అదే సమయంలో, దాని కొన్ని లక్షణాలు ఉదయం కూడా కనిపిస్తాయి, వీటిని పొరపాటున కూడా విస్మరించకూడదు. శరీరంలోని ముఖ్యమైన అవయవాల్లో.. మూత్రపిండాలు (కిడ్నీలు) ఒకటి.. ఇవి ముఖ్యమైన విధులను నిర్వహిస్తాయి.. రక్తాన్ని ఫిల్టర్ చేయడం ద్వారా శరీరం నుండి విషాన్ని తొలగించడంలో మూత్రపిండాలు సహాయపడతాయి. కానీ కొన్నిసార్లు కొన్ని రసాయనాలు పేరుకుపోవడం వల్ల, చిన్న స్ఫటికాలు ఏర్పడటం.. అంటే మూత్రపిండాలలో రాళ్లు ఏర్పడటం ప్రారంభిస్తాయి.. ఇది చాలా తీవ్రమైన సమస్యలను కలిగిస్తుంది. మూత్రపిండాలలో రాయి ఉన్నప్పుడు, దాని లక్షణాలు మన శరీరంపై కనిపిస్తాయి. ముఖ్యంగా ఉదయం, మన శరీరం మూత్రపిండాల్లో రాళ్లకు సంబంధించిన అనేక లక్షణాలను చూపుతుంది. అయితే.. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే.. ఉదయం పూట కొన్ని లక్షణాలు కనిపిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఉదయాన్నే ఎక్కువగా కనిపించే 3 లక్షణాల గురించి ఇప్పుడు తెలుసుకోండి..


### ఉదయం నిద్ర లేచినప్పుడు తీవ్రమైన వెన్ను నొప్పి లేదా నడుము నొప్పి..

మూత్రపిండాల్లో రాళ్లకు అత్యంత సాధారణమైన.. ప్రారంభ లక్షణం నడుము లేదా వీపులో అకస్మాత్తుగా తీవ్రమైన నొప్పి. సాధారణంగా ఈ నొప్పి ఒక వైపు, కుడి లేదా ఎడమ వైపు ఎక్కువగా ఉంటుంది.. కొన్నిసార్లు ఇది కడుపు నుంచి తొడల వరకు వ్యాపిస్తుంది. ఉదయం నిద్ర లేచిన వెంటనే ఈ నొప్పి ఎక్కువగా అనిపిస్తుంది, ఎందుకంటే ఉదయం శరీరం చాలా సేపు ఒకే స్థితిలో ఉంటుంది.. మూత్రాశయం నిండి ఉంటుంది. మూత్రపిండాల్లో రాళ్ల నొప్పి చాలా తీవ్రంగా ఉంటుంది. ఎంతగా అంటే ఆ వ్యక్తికి త్వరగా ఉపశమనం లభించదు..

### ఉదయం మూత్ర విసర్జనలో మంట లేదా అవరోధం

మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే, ఉదయం మూత్ర విసర్జనలో మంట లేదా అవరోధం అనిపించవచ్చు. మూత్రపిండాల్లో రాయి మూత్ర నాళంలో ఇరుక్కుపోయినప్పుడు ఇది జరుగుతుంది. దీనివల్ల మూత్ర విసర్జన చేస్తున్నప్పుడు తీవ్రమైన మంట, అడపాదడపా మూత్ర విసర్జన లేదా మూత్రాశయాన్ని పూర్తిగా ఖాళీ చేయలేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అటువంటి పరిస్థితిలో, కొన్నిసార్లు మూత్రంలో స్వల్ప రక్తం లేదా దుర్వాసన రావచ్చు. దీనివల్ల ఇన్ఫెక్షన్ కూడా రావచ్చు. మీరు రోజూ ఇలాంటి సమస్యను ఎదుర్కొంటుంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

### వికారం లేదా వాంతులు వచ్చినట్లు అనిపించడం




ఉదయం, కిడ్నీలో రాళ్ల కారణంగా వికారం లేదా వాంతులు వచ్చినట్లు అనిపించవచ్చు. కిడ్నీలో రాళ్లు శరీర డీటాక్స్ వ్యవస్థను ప్రభావితం చేస్తాయి.. దీని కారణంగా ఉదయం నిద్రలేచిన వెంటనే వాంతులు లేదా వికారం అనిపిస్తుంది. ఇది సాధారణంగా నొప్పి లేదా ఇతర లక్షణాలతో జరుగుతుంది. చాలా మందికి శరీరంలో తల తిరగడం, అలసట, భారంగా అనిపించవచ్చు.

### ఇలా అనిపిస్తే ఏమి చేయాలి..

ఇది సాధారణమే కావచ్చు. కానీ మీరు తెల్లవారుజామున 2 నుండి 3 రోజులు నిరంతరం అలాంటి లక్షణాలను చూస్తుంటే, దానిని విస్మరించవద్దు. అటువంటి పరిస్థితిలో, వెంటనే వైద్యుడిని సంప్రదించి తనిఖీ చేయించుకోండి. వారు చెప్పిన సలహాలు సూచనలను పాటించండి..

# థైరాయిడ్ రోగులు తప్పక తీసుకోవల్సిన ఆహారాలు ఇవే..!




థైరాయిడ్ సమస్యతో బాధపడేవారు ఆహారంలో తప్పక కొన్ని మార్పులు చేసుకోవాలి. థైరాయిడ్ అనేది శరీర శక్తి స్థాయిలు, జీర్ణక్రియ, ఉష్ణోగ్రత, మానసిక స్థితి, హృదయ స్పందన రేటు, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే ఓ హార్మోన్. ఇది శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపితే బద్ధకంగా, బలహీనంగా మారుతుంది. థైరాయిడ్ సమస్యలు ఉంటే ఈ కింది.. థైరాయిడ్.. ఇదొక ప్రాణాంతకమైన ఆరోగ్య సమస్య. సకాలంలో గుర్తిస్తే వైద్యపరంగా చికిత్స చేయవచ్చు. కానీ ఆలసత్వం చేస్తే అది క్యాన్సర్‌గా మారే ప్రమాదం లేకపోలేదు. థైరాయిడ్ సమస్యతో బాధపడేవారు ఆహారంలో తప్పక కొన్ని మార్పులు చేసుకోవాలి.

థైరాయిడ్ అనేది శరీర శక్తి స్థాయిలు, జీర్ణక్రియ, ఉష్ణోగ్రత, మానసిక స్థితి, హృదయ స్పందన రేటు, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడే ఓ హార్మోన్. ఇది శరీరంపై ప్రతికూల ప్రభావాన్ని చూపితే బద్ధకంగా, బలహీనంగా మారుతుంది. థైరాయిడ్ సమస్యలు ఉంటే ఈ కింది 6 ఆహారాలు తప్పక తీసుకోవాలి..

### థైరాయిడ్ ఉన్నవారు ఏమి తినాలి?

**సాల్టెడ్ నట్స్**

బ్రెజిల్ నట్స్, మకాడమియా నట్స్, హాజెల్ నట్స్.. వీటిల్లో సెలీనియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన థైరాయిడ్ పనితీరుకు ఉపయోగపడుతుంది. వీటన్నింటినీ కలిపి రోజంతా స్నాక్స్ మాదిరి ప్యాకెట్‌లో నిల్వ చేసి.. అప్పుడప్పుడు తీసుకోవచ్చు.

**కాల్చిన చేపలు**

చేపలలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, సెలీనియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఇన్‌ఫ్లమేటర్ తగ్గించడంలో సహాయపడతాయి. కాల్చిన సాల్మన్, కాడ్, సీ బాస్, హాడాక్, పెర్చ్‌లను భోజనంలో తినవచ్చు. ముగ్గురు భార్యలు, 9 మంది పిల్లలు.. పోషించలేక దొంగగా మారిన మొగుడు! టిష్యూ వాడే వారికి అలర్ట్.. ఇవి ఎంత డేంజరో తెలుసా? ఇంటి కిటికీలో నుంచి రూ.500 నోట్ల వర్షం.. రోడ్డు ఇంజనీర్ అరెస్ట్! స్టార్టప్ కంపెనీలో %జనూ%గా 'శునకం' నియామకం.. సీటు కూడా కావాలట!

**పాల ఉత్పత్తులు**

పెరుగు, ఐస్ క్రీం, పాలు వంటి పాల ఉత్పత్తులలో మంచి మొత్తంలో అయోడిన్ ఉంటుంది. థైరాయిడ్ గ్రంథులు పెరగకుండా నిరోధించడానికి అయోడిన్ అవసరం.

**గుడ్లుజి**

గుడ్లలో సెలీనియం, అయోడిన్ రెండూ మంచి మొత్తంలో ఉంటాయి. గరిష్ట ఆరోగ్య ప్రయోజనాల కోసం మొత్తం గుడ్డును తీసుకోవడం మంచిది. ఎందుకంటే పచ్చసొనలో ఎక్కువ పోషకాలు ఉంటాయి.

**క్యాబేజీ, బ్రోకలీ**

బ్రోకలీ, కాలీఫ్లవర్, క్యాబేజీ, చైనీస్ క్యాబేజీ వంటి మొదలైన కూరగాయలు థైరాయిడ్ సమతుల్యతకు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.

**పండ్లు**

థైరాయిడ్‌ను సమతుల్యంగా ఉంచడానికి అయోడిన్‌తో పాటు సెలీనియం, విటమిన్ డి కూడా అవసరం. దీనితో పాటు పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు కూడా చాలా ముఖ్యమైనవి. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## చికెన్ బిర్యానీ ఇష్టమా.. లేజీ గర్ల్ రెసిపీని ట్రై చేయండి.. తక్కువ సమయంలోనే రెడీ..



సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న 'లేజీ గర్ల్' బిర్యానీ రెసిపీ కేవలం 30 నిమిషాల్లోనే తయారవుతుంది. ఈ రెసిపీ చేయడానికి ఎక్కువ సమయం లేదా ఎక్కువ శ్రమ అవసరం లేదు. మీరు దీన్ని ఇంట్లో సులభంగా తయారు చేసుకోవచ్చు . కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా ఈ రుచికరమైన బిర్యానీని ఆస్వాదించవచ్చు వంటగదిలో గంటల తరబడి గడపడం ఇష్టపడని వారిలో మీరు కూడా ఒకరా? అయినా సరే బిర్యానీ తినడం అంటే ఇష్టమా.. అయితే ఇది మీ కోసమే.. సోషల్ మీడియాలో వైరల్ అయిన 'లేజీ గర్ల్' బిర్యానీ రెసిపీ కేవలం 30 నిమిషాల్లోనే సిద్ధమవుతుంది. ఈ రెసిపీ చేయడానికి ఎక్కువ సమయం లేదా ఎక్కువ శ్రమ అవసరం లేదు. మీరు దీన్ని ఇంట్లో సులభంగా తయారు చేసుకోవచ్చు. కుటుంబ సభ్యులతో కలిసి ఈ టేస్టీ టేస్టీ బిర్యనీని హ్యాపీగా ఆస్వాదించవచ్చు. ఈ వైరల్ అవుతున్న వీడియో ప్రకారం ఈ చికెన్ బిర్యానీ రెసిపీ ఆరుగురికి సరిపోతుంది. కనుక బిర్యానీ తినాలనిపిస్తే ఈ చికెన్ బిర్యనీని ట్రై చేయండి.. మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఈ బిర్యానీ రుచిని ఆనందించండి.

### చికెన్ బిర్యానీకి కావలసిన పదార్థాలు:

చికెన్ బ్రెస్ట్- 2 వర్కింగ్ ఉమెన్ కోసమే ఈ సింపుల్ టిప్స్ .. ఈజీగా వంట చేసుకోండి.. లేటుగా అయినా లేటెస్ట్‌గా.. అరుదైన ఆ అతిధులను చూసేందుకు క్యూ..! ఎక్కువ సేపు కూర్చుంటున్నారా ఎన్ని వ్యాధులకు వెల్కమ్ చెబుతున్నారా ఈ యోగానాలతో వెర్టిగో (తలతిరగడం) సమస్యకు చెక్ పెట్టండి.. బాస్మతి బియ్యం- 3 కప్పులు బంగాళాదుంప- 2 టమోటా- 2 అల్లం-వెల్లుల్లి పేస్ట్- 1 టేబుల్ స్పూన పచ్చి మిరపకాయలు- 5 బిర్యానీ మసాలా (మీకు నచ్చినది)- 1 ప్యాకెట ఉప్పు- రుచికి సరిపడా కారం- 1 స్పూన్ పసుపు 1/2 స్పూన్ దాల్చిన చెక్క- కొంచెం యాలకులు- 4 వెన్న- 1 టేబుల్ స్పూన పెరుగు- 2 టేబుల్ స్పూన్ పుదీనా- కొంచెం కొత్తిమీర- కట్ట వేయించిన ఉల్లిపాయలు- 1 కప్పు మసాలా దినుసులు- 1 టేబుల్ స్పూన్ బిర్యానీ ఆకు- 1

### తయారీ విధానం:

1. ముందుగా ఉల్లిపాయలను సన్నగా నిలువుగా కోసి.. అవి క్రిస్పీగా, ముదురు గోధుమ రంగులోకి వచ్చే వరకు వేయించి పక్కన పెట్టుకోండి.
2. ఇప్పుడు బియ్యాన్ని శుభ్రంగా కడిగి.. మసాలా దినులుసులు, బిర్యానీ ఆకు వేసి నానబెట్టండి. తర్వాత చికెన్ బ్రెస్ట్, బంగాళాదుంపలు ,టమోటాలను ముక్కలుగా కోయండి.
3. మందపాటి పాన్ తీసుకుని స్టవ్ మీద పెట్టి దానిపై నూనె రాసి, అల్లం-వెల్లుల్లి పేస్ట్, మిరపకాయలు వేసి, టమోటాలు వేసి మెత్తబడే వరకు వేయించాలి.
4. ఇప్పుడు చికెన్, బంగాళాదుంపలు, పెరుగు, బిర్యానీ మసాలా, సుగంధ ద్రవ్యాలు, మసాలా దినుసులు వేసి బాగా కలిపి కనీసం 15 నిమిషాలు వేయించాలి. ఇలా చేయడం వలన పదార్థాలు పూర్తిగా కలిసిపోతాయి.
5. ఇప్పుడు మరిగించిన బియ్యం మీద బిర్యానీ మసాలా చల్లి వేడి నీరు పోసి బియ్యం 80 శాతం ఉడికిన తర్వాత దింపేయ్యండి.
6. ఇప్పుడు పాన్ లో చికెన్ టొమాటో మసాలా మిశ్రమం వేసి పచ్చి మిరపకాయలు, వేయించిన ఉల్లిపాయల ముక్కలు చల్లి.. పైన ఉడికించిన అన్నం వేయండి.
7. ఆపై ఈ మిశ్రమంపై బిర్యానీ మసాలా, ఫుడ్ కలర్, వెన్న మిశ్రమాన్ని వేసి దానిమీద బటర్ పేపర్ వేసి కవర్ చేయండి. దాదాపు 15 నిమిషాలు ఉడికించండి. అంతే సింపుల్ గా చికెన్ బిర్యానీ రెడీ.. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియా యూజర్స్ ని ఓ రేంజ్ లో షేక్ చేస్తోంది. ముఖ్యంగా బిర్యానీ లవర్స్ ని తెగ ఆకట్టుకుంటుంది

## మీరూ మామిడి పండు తిన్నాక టెంక పడేస్తున్నారా? ఆగండాగండీ..




పిల్లల నుంచి పెద్దల వరకు దాదాపు ప్రతి ఒక్కరూ మామిడి పండ్లు తినడానికి ఇష్టపడతారు. మామిడి పండ్లు రుచికరమైనవి మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. కానీ మామిడి పండు తిన్న తర్వాత దాని టెంక మనం పడేస్తుంటాం.. కానీ మీకు తెలుసా? మామిడి విత్తనాలు కూడా ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయట. ఆయుర్వేద నిపుణుల ప్రకారం.. మామిడి పండ్లలో రాజు. పిల్లల నుంచి పెద్దల వరకు దాదాపు ప్రతి ఒక్కరూ దీన్ని తినడానికి ఇష్టపడతారు. మామిడి పండ్లు రుచికరమైనవి మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. కానీ మామిడి పండు తిన్న తర్వాత దాని టెంక మనం పడేస్తుంటాం.. కానీ మీకు తెలుసా? మామిడి విత్తనాలు కూడా ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయట. ఆయుర్వేద నిపుణుల ప్రకారం మామిడి పండు విత్తనాలను ఆరోగ్యానికి ప్రభావవంతమైన మూలికగా భావిస్తున్నారు. ఆరోగ్యానికి ఈ విత్తనాలు ఎలా ఉపయోగపడతాయో ఇక్కడ తెలుసుకుందాం.. మనం సాధారణంగా మామిడి గుజ్జును తినేసి, దాని టెంకను పారేస్తాం. కానీ దాని నుంచి తయారుచేసిన పొడికి చాలా వ్యాధులను నయం చేసే శక్తి ఉందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అందుకే వీటిని చెత్తబుట్టలో వేసే ముందు కాస్త ఆలోచించడం మంచిది. మామిడి పండు లోపల ఉండే విత్తనం ఎండబెట్టి పొడిగా చేసుకోవాలి. ఈ పొడిని తీసుకోవడం వల్ల హృదయ సంబంధ వ్యాధులు, అధిక రక్తపోటు ప్రమాదం తగ్గుతుంది. మామిడి పొడిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించవచ్చు. ఇది మధుమేహంతో బాధపడేవారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. మామిడి పొడిలోని విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. వైరస్లు, బ్యాక్టీరియా వల్ల కలిగే ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయి. మామిడి పొడిలోని క్రియాశీల సమ్మేళనాలు కాలేయాన్ని శుభ్రపరుస్తాయి. దాని పనితీరును మెరుగుపరుస్తాయి. ఫలితంగా కాలేయం మరింత శక్తివంతంగా పనిచేస్తుంది. వ్యర్థాలను సులభంగా తొలగిస్తుంది. మామిడి పొడిలో కాల్షియం, భాస్వరం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. ఈ ఖనిజాలు ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. ఈ పొడి పిల్లలతో పాటు పెద్దల అభివృద్ధికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ పొడి శరీరంలో మంటను తగ్గించే లక్షణాలను కలిగి ఉంటుందని పరిశోధనల్లో తేలింది. కీళ్ల నొప్పులు ఉన్నవారికి మామిడి విత్తనాల పొడి ప్రయోజనకరంగా ఉంటుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ పొడిని తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి సహాయపడుతుంది. ఈ పొడిలోని ఫైబర్ కంటెంట్ అజీర్ణం, ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. మామిడి పొడి నుంచి తీసిన నూనె చర్మానికి సహజ మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. ఇది పొడి చర్మాన్ని మృదువుగా చేస్తుంది. ఇందులో తేనె లేదా పాలు కలిపి ఫేస్ ప్యాక్‌గా అప్లై చేయడం వల్ల చర్మం కాంతివంతంగా ఉంటుంది.

### మామిడి పొడిని ఎలా తయారు చేయాలంటే?


మామిడి గింజలను ఎండలో బాగా ఎండబెట్టాలి. తరువాత వాటిని మిక్సీలో పొడిగా చేసుకోవాలి. తరువాత ఈ పొడిని టీలో కలిపి ప్రతిరోజూ తాగవచ్చు. లేదా స్మూతీలు, జ్యూస్‌లలోనూ చేర్చుకోవచ్చు. ఇది శరీరానికి శక్తిని అందిస్తుంది. ఇది దీర్ఘకాలిక ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మంచిది

## రుచిగా ఉంటుందని మీరూ ఫ్రైలు ఇలా చేస్తున్నారా? ఈ పొరబాటు గుండెపోటుకు రహదారి..



కూరగాయలతో రుచికరమైన క్రిస్పీ ఫ్రై వంటకాలు చేసే అలవాటు మనలో చాలా మందికి ఉంటుంది. అయితే వంట కోసం మార్కెట్లో దొరికే రకరకాల నూనెలు వాడుతుంటారు. ఇక కూరలు, వేపుడు వంటి ఆహారాలు తయారు చేసిన తర్వాత అధిక నూనె వినియోగంతోపాటు చివరిలో వాటిపై నెయ్యి కూడా చిలికిస్తారు.. చాలా మంది ఇళ్లలో రకరకాల కూరగాయలతో రుచికరమైన క్రిస్పీ ఫ్రై వంటకాలు చేస్తుంటారు. అయితే వంట కోసం మార్కెట్లో దొరికే రకరకాల నూనెలు వాడుతుంటారు. ఇక కూరలు, వేపుడు వంటి ఆహారాలు తయారు చేసిన తర్వాత అధిక నూనె వినియోగంతోపాటు చివరిలో వాటిపై నెయ్యి కూడా చిలికిస్తారు. అయితే ఈ అలవాటు అంత మంచిది కాదని నిపుణులు అంటున్నారు. తరచూ ఇలా వంట నూనెల విషయంలో చేసే పొరబాట్లు శరీరంలో వివిధ సమస్యలకు కారణం అవుతాయట. ముఖ్యంగా గుండె జబ్బుల సమస్యలు అధికమవుతాయని హెచ్చరిస్తున్నారు. కూరగాయలను ఏ నూనెలో వేయించాలో తెలుసుకోవాలి. రుచి కోసం చేసే పొరబాట్లు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతాయో నిపుణుల మాటల్లో మీ కోసం.. ఆరోగ్యానికి ఎటువంటి హాని కలిగించకుండా ఏ నూనె వాడాలి? కూరగాయలను ఎలా వేయించాలి? వంటి విషయాల గురించి నిపుణులు ఏం చెబుతున్నారంటే.. వంటలో ఆవాల నూనె లేదంటే నువ్వుల నూనెను వినియోగించడం సురక్షితమని చెబుతున్నారు. ఈ నూనెలు తక్కువ మొత్తంలో ఉపయోగించడం వల్ల శరీరానికి ఎటువంటి హాని జరగదు. అయితే కూరగాయలు వేయించేటప్పుడు, వాటిని నెయ్యితో వేయించడానికి ప్రయత్నించాలి. పప్పులను వేయించడానికి కూడా, నూనెకు బదులుగా నెయ్యిని వాడటం మంచిది. ఇది శరీరంలో ఒమేగా 3, ఒమేగా 6 సమతుల్యతను కాపాడుతుంది. శరీరం కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

# దేశంలోనే తొలి డెంగ్యూ టీకా..



త్వరలో అందుబాటులోకి భారత్‌లో అభివృద్ధి చేసిన మొదటి డెంగ్యూ టీకా త్వరలో అందుబాటులోకి రానుంది. సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా అభివృద్ధి చేసిన ఈ వ్యాక్సిన్‌ను 'టెట్రావాక్స్-విడి' అని పిలుస్తున్నారు. నాలుగు రకాల డెంగ్యూ జ్వరాల నుంచి రక్షణ కల్పించేందుకు దీన్ని తయారుచేశారు. భారత్‌లో అభివృద్ధి చేసిన మొదటి డెంగ్యూ టీకా త్వరలో అందుబాటులోకి రానుంది. సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా అభివృద్ధి చేసిన ఈ వ్యాక్సిన్‌ను 'టెట్రావాక్స్-విడి' అని పిలుస్తున్నారు. నాలుగు రకాల డెంగ్యూ జ్వరాల నుంచి రక్షణ కల్పించేందుకు దీన్ని తయారుచేశారు. ఈ వ్యాక్సిన్ మూడో దశ ట్రయల్స్‌కు వివిధ నేపథ్యాలు కలిగిన వేలాది వలంటీర్ల పేర్ల నమోదు దాదాపు పూర్తయ్యింది. దీని ద్వారా ఈ టీకా ఒక సమూహం లేదా వర్గానికి వాస్తవంగా డెంగ్యూ రాకుండా అడ్డుకుంటుందా అనేది పరిశీలిస్తారు.కీలకమైన ఈ మూడో దశ ట్రయల్స్ ప్రారంభ ఫలితాలు సానుకూలంగా ఉన్నట్టు తెలిసింది. ఈ దశ ట్రయల్స్‌లో వలంటీర్లకు సైడ్ ఎఫెక్ట్స్ ఏమైనా వస్తాయా, డెంగ్యూ నుంచి వారికి రక్షణ కల్పించడం ఎలా అనే విషయాలను పర్యవేక్షిస్తారు. వ్యాక్సిన్ ఎలా పనిచేస్తుందో శాస్త్రవేత్తలు డాటాను విశ్లేషిస్తారు. ఫలితాలు బాగుంటే, కేంద్ర ఆరోగ్య శాఖ అధికారులు సంవత్సరంలోపు ఈ టీకాకు ఆమోదం తెలిపే అవకాశం ఉంటుంది.

# భారీ బ్యాటరీ, వాటర్ రెసిస్టెన్స్, ఏఐ ఫీచర్లతో లాంచ్ అయిన టెక్నో కొత్త స్మార్ట్ ఫోన్లు.. ధర చాలా తక్కువ..!

బడ్జెట్ ధరలోనే ఆకట్టుకునే ఫీచర్లు కలిగిన ఫోన్లను తయారు చేసి కస్టమర్లకు అందించడంలో అనేక కంపెనీలు ప్రస్తుతం పోటీ పడుతున్నాయి. అందులో భాగంగానే టెక్నో కంపెనీ లేటెస్ట్ గా అలాంటి ఓ రెండు బడ్జెట్ స్మార్ట్ ఫోన్లను లాంచ్ చేసింది.భారీ బ్యాటరీ, వాటర్ రెసిస్టెన్స్, ఏఐ ఫీచర్లతో లాంచ్ అయిన టెక్నో కొత్త స్మార్ట్ ఫోన్లు.. ధర చాలా తక్కువ..!బడ్జెట్ ధరలోనే ఆకట్టుకునే ఫీచర్లు కలిగిన ఫోన్లను తయారు చేసి కస్టమర్లకు అందించడంలో అనేక కంపెనీలు ప్రస్తుతం పోటీ పడుతున్నాయి. అందులో భాగంగానే టెక్నో కంపెనీ లేటెస్ట్ గా అలాంటి ఓ రెండు బడ్జెట్ స్మార్ట్ ఫోన్లను లాంచ్ చేసింది. పోవా 7 5జి, పోవా 7 ప్రొ 5జి పేరిట టెక్నో కంపెనీ రెండు నూతన ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్లను భారత్‌లో లాంచ్ చేసింది. ఈ ఫోన్ల ధర తక్కువగా ఉండడమే కాదు, ఆకట్టుకునే ఫీచర్లను ఈ ఫోన్లలో అందిస్తున్నారు. ఈ ఫోన్లలో 6.78 ఇంచుల డిస్‌ప్లేను ఏర్పాటు చేయగా దీనికి 144 హెడ్జ్ రిఫ్రెష్ రేట్‌ను అందిస్తున్నారు. అందువల్ల డిస్‌ప్లేలు చాలా క్వాలిటీగా ఉంటాయని చెప్పవచ్చు. పోవా7 ఫోన్ కు చెందిన డిస్‌ప్లే ఫుల్ హెచ్‌డీ ప్లస్ రిజల్యూషన్‌ను కలిగి ఉండగా, ప్రొ మోడల్ డిస్‌ప్లే 1.5కె రిజల్యూషన్‌ను కలిగి ఉంది. ఈ రెండు ఫోన్లలోనూ మీడియాటెక్ డైమెన్సిటీ 7300 ఆక్టాకోర్ ప్రాసెసర్‌ను అందిస్తున్నారు. 8జీబీ ర్యామ్ లభిస్తుంది. మరో 8జీబీ వరకు ర్యామ్‌ను అదనంగా వర్చువల్‌గా పెంచుకునే వీలు కల్పించారు.

**ఆకట్టుకునే ఏఐ ఫీచర్లు..**

ఈ ఫోన్లలో యూజర్లకు ఆండ్రాయిడ్ 15 ఆపరేటింగ్ సిస్టమ్ లభిస్తుంది. ఈ ఫోన్లకు గాను ఆండ్రాయిడ్ 16 ఓఎస్ అప్‌డేట్‌ను, 2 ఏళ్ల వరకు సెక్యూరిటీ అప్‌డేట్స్‌ను అందిస్తామని కంపెనీ చెబుతోంది. ఈ ఫోన్లలో ఎల్లా ఏఐ పేరిట ఏఐ ఫీచర్లను అందిస్తున్నారు. ఏఐ కాల్ అసిస్టెంట్, ఏఐ ఆటో ఆన్సర్, ఏఐ వాయిస్ ప్రింట్ నాయిస్ సప్రెషన్ అనే ఏఐ ఫీచర్లను ఈ ఫోన్లలో




అందిస్తున్నారు. ఈ ఫోన్లలో 5జి ప్లస్ ప్లస్ కనెక్టివిటీ లభిస్తుంది. పోవా 7 స్మార్ట్ ఫోన్‌లో వెనుక వైపు 50 మెగాపిక్సల్ మెయిన్ కెమెరా ఉండగా, మరో సెకండరీ కెమెరాను కూడా ఏర్పాటు చేశారు. ప్రొ మోడల్‌లో వెనుక వైపు 64 మెగాపిక్సల్ మెయిన్ కెమెరాను, 8 మెగాపిక్సల్ అల్ట్రా వైడ్ కెమెరాను ఏర్పాటు చేశారు. వీటిలో ముందు వైపు 13 మెగాపిక్సల్ కెమెరాను ఇచ్చారు. ఈ ఫోన్లలోని కెమెరాల సహాయంతో అద్భుతమైన 4కె వీడియోలను చిత్రీకరించుకోవచ్చని కంపెనీ చెబుతోంది.

**భారీ బ్యాటరీ..**


ఈ ఫోన్లకు గాను ఐపీ64 వాటర్, డస్ట్ రెసిస్టెన్స్ ఫీచర్‌ను అందిస్తున్నారు. వీటిల్లో 6000 ఎంఏహెచ్ బ్యాటరీ ఉండగా 45 వాట్ల ఫాస్ట్ చార్జింగ్‌కు సపోర్ట్ లభిస్తుంది. అయితే ప్రొ మోడల్‌లో 30 వాట్ల వైర్‌లెస్ చార్జింగ్ సపోర్ట్‌ను పొందవచ్చు. పోవా 7 స్మార్ట్ ఫోన్‌లో 8జీబీ ర్యామ్, 128జీబీ, 256జీబీ స్టోరేజ్ మోడల్స్ లభిస్తున్నాయి. మెమొరీని కార్డు ద్వారా పెంచుకునే సదుపాయం అందిస్తున్నారు. హైబ్రిడ్ డ్యుయల్ సిమ్ స్లాట్ ఉంది. ఫింగర్ ప్రింట్ సెన్సార్ పక్క భాగంలో ఉండగా, ఇన్ ఫ్రా రెడ్ సెన్సార్‌ను కూడా ఇచ్చారు. 5జి, డ్యుయల్ 4జి వీవోఎల్‌టీఈ, డాల్బీ అట్మోస్, డ్యుయల్ బ్యాండ్ వైఫై, బ్లూటూత్ 5.4, యూఎస్‌బీ టైప్ సి, ఎన్‌ఎఫ్‌సీ వంటి అదనపు ఫీచర్లను కూడా ఈ ఫోన్‌లో అందిస్తున్నారు. ఇక పోవా 7 ప్రొ స్మార్ట్ ఫోన్‌లోనూ ఇవే ఫీచర్లను అందిస్తున్నారు. కానీ డిస్‌ప్లేకు మాత్రం గొరిల్లా గ్లాస్ ప్రొటెక్షన్ లభిస్తుంది. అలాగే మైక్రో ఎస్‌డీ కార్డు స్లాట్ లేదు. మిగిలిన ఫీచర్లు యథాతథంగా అలానే ఉన్నాయి.

**ధర వివరాలు..**

ఇక టెక్నో పోవా 7 5జి స్మార్ట్‌ఫోన్‌కు చెందిన 8జీబీ ర్యామ్, 128జీబీ స్టోరేజ్ మోడల్ ధర రూ.14,999 ఉండగా, 8జీబీ ర్యామ్, 256జీబీ స్టోరేజ్ మోడల్ ధర రూ.15,999గా ఉంది. బ్యాంకు ఆఫర్లు, ఇతర డిస్కౌంట్లతో ఫోన్‌ను రూ.2వేల తగ్గింపు ధరకు కొనుగోలు చేయవచ్చు. అలాగే టెక్నో పోవా 7 ప్రొ 5జి స్మార్ట్ ఫోన్‌కు చెందిన 8జీబీ ర్యామ్, 128జీబీ స్టోరేజ్ మోడల్ ధర రూ.18,999 ఉండగా, 8జీబీ ర్యామ్, 256జీబీ స్టోరేజ్ మోడల్ ధర రూ.19,999గా ఉంది. ఈ ఫోన్‌పై కూడా బ్యాంకు ఆఫర్లు, ఇతర డిస్కౌంట్లతో రూ.2వేల వరకు డిస్కౌంట్‌ను పొందవచ్చు. ఈ ఫోన్లను జూలై 10వ తేదీ నుంచి ఫ్లిప్‌కార్ట్‌లో విక్రయించనున్నారు. 6 నెలల నో కాస్ట్ ఈఎంఐ సదుపాయాన్ని కూడా ఈ ఫోన్లపై అందిస్తున్నారు

# రేడియేషన్ లేకుండానే క్యాన్సర్ కణతుల గుర్తింపు!

రేడియేషన్ లేకుండా, సురక్షితంగా కణుతులను గుర్తించే ఇమేజింగ్ మాలిక్యూల్‌ను ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్‌సీ) శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. ఇది మానవ శరీరానికి హాని చేయదని, చౌకగా అందుబాటులో ఉంటుందని వీరు చెప్పారు. ఈ కొత్త విధానం ఖరీదైన పీఈటీ స్కాన్స్‌కు బదులుగా అందుబాటులోకి వస్తుందన్నారు. కొత్త టెక్నాలజీని అభివృద్ధి చేసిన ఐఐఎస్‌సీ పరిశోధకులుపీఈటీ, ఎంఆర్‌ఐల కన్నా చౌకబె రేడియేషన్ లేకుండా, సురక్షితంగా కణుతులను గుర్తించే ఇమేజింగ్ మాలిక్యూల్‌ను ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్‌సీ) శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. ఇది మానవ శరీరానికి హాని చేయదని, చౌకగా అందుబాటులో ఉంటుందని వీరు చెప్పారు. ఈ కొత్త విధానం ఖరీదైన పీఈటీ స్కాన్స్‌కు బదులుగా అందుబాటులోకి వస్తుందన్నారు. దీనివల్ల క్యాన్సర్ రోగ నిర్ధారణ తక్కువ వనరులతోనే చేరువవుతుందని తెలిపారు. ఈ అధ్యయన నివేదికను జేఏసీఎస్ ఏయూ ప్రచురించింది. ఐఐఎస్‌సీలోని బయోఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్, ఈ అధ్యయన నివేదిక కరస్పాండింగ్ ఆథర్ సంహిత సిన్హా మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో, పీఈటీ, ఎంఆర్‌ఐల కన్నా చౌక ధరలో, ఆ పరీక్షల ద్వారా తెలుసుకోగలిగిన సమాచారాన్ని తాము అభివృద్ధి చేసిన విధానం ద్వారా తెలుసుకోవచ్చునని చెప్పారు.పీఈటీ స్కాన్స్‌తో సమస్యలుకణుతులు (ట్యూమర్లు)ను గుర్తించడానికి పాసిట్రాన్ ఎమిషన్ టోమోగ్రఫీ (పీఈటీ) అత్యున్నత స్థాయి ప్రామాణికమైనది. పీఈటీ స్కాన్స్ తీసేటపుడు 18ఎఫ్-ఎఫ్‌డీజీ వంటి రేడియోయాక్టివ్ గ్లూకోజ్ ట్రేసర్స్‌ను ఇంజెక్ట్ చేస్తారు. ఇవి కణితి ఉన్న ప్రదేశంలో పోగుపడతాయి. స్కానింగ్ చేసేటపుడు ఆ ప్రదేశాలను ప్రకాశవంతంగా చేస్తాయి. అయితే, పీఈటీ చాలా ఖరీదైనది. అంతేకాకుండా, దీనివల్ల రేడియేషన్ ముప్పు ఉంటుంది.ఎరిన్ని ట్రయల్స్ అవసరం..జీవ వ్యవస్థకు బయట జీపీసీ అనే అణువు (మాలిక్యూల్)ను



ఐఐఎస్‌సీ టీమ్ రూపొందించింది. ఇది సున్నితత్వం, వైవిధ్యాలను నాటకీయంగా పెంచగలదు. దీనివల్ల ట్యూమర్‌ను సులువుగా గుర్తించడం సాధ్యమవుతుంది. ఆరోగ్యానికి ముప్పు లేకుండానే మళ్లీ మళ్లీ స్కాన్స్ తీయడానికి ఈ విధానం ఉపయోగపడుతుంది. ఇది ప్రస్తుతం ప్రయోగశాల అధ్యయనాల్లో ఉంది. దీనిపై మరింత క్లినికల్ ట్రయల్స్ అవసరం.పీఏ ఇమేజింగ్‌తో మేలు

ఐఐఎస్‌సీ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన కొత్త విధానం పీఏ ఇమేజింగ్. దీనిలో రేడియేషన్‌ను వినియోగించరు. శరీరంలోని వైవిధ్యంతో కూడిన అణువులను ప్రకాశింపజేయడానికి నియర్ ఇన్‌ఫ్రారెడ్ లైట్‌ను ఈ విధానంలో ఉపయోగిస్తారు. ఈ అణువులు (మాలిక్యూల్స్) శబ్ద తరంగాలను విడుదల చేస్తాయి. ట్యూమర్ ఇమేజెస్‌ను రూపొందించడానికి ఈ శబ్ద తరంగాలు ఉపయోగపడతాయి

# మరో కొత్త ఫీచర్‌ను తీసుకురాబోతున్న వాట్సాప్..




ఇక ఫొటోలు, వీడియోల డౌన్‌లోడ్ కంట్రోల్ మీ చేతుల్లోనే..! ఇన్‌స్టంట్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ వాట్సాప్‌కు ప్రపంచవ్యాప్తంగా దాదాపు మూడు బిలియన్ల యూజర్లు ఉన్నారు. ఆయా యూజర్లను దృష్టిలో పెట్టుకొని మెటా యాజమాన్యంలోని కంపెనీ ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫీచర్స్‌ను పరిచయం చేస్తూ వస్తున్నది. ఎరో కొత్త ఫీచర్‌ను తీసుకురాబోతున్న వాట్సాప్.. ఇక ఫొటోలు, వీడియోల డౌన్‌లోడ్ కంట్రోల్ మీ చేతుల్లోనే..! ఇన్‌స్టంట్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ వాట్సాప్‌కు ప్రపంచవ్యాప్తంగా దాదాపు మూడు బిలియన్ల యూజర్లు ఉన్నారు. ఆయా యూజర్లను దృష్టిలో పెట్టుకొని మెటా యాజమాన్యంలోని కంపెనీ ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫీచర్స్‌ను పరిచయం చేస్తూ వస్తున్నది. తాజాగా యూజర్లకు మరో గుడ్‌న్యూస్ చెప్పింది. వాట్సాప్‌లో ఫొటోలు-వీడియోల ఆటో డౌన్‌లోడ్ క్వాలిటీ విషయంలో మరింత కంట్రోల్‌ను యూజర్లకే ఇవ్వబోతున్నది. వాట్సాప్ ట్రాకర్ నివేదిక ప్రకారం.. ఈ కొత్త ఫీచర్ ఆండ్రాయిడ్ వెర్షన్ 2.25.18.11 వాట్సాప్ బీటాలో కనిపించింది.ఈ కొత్త ఫీచర్‌తో యూజర్లు తమ ఫోన్‌లో ఆటోమేటిక్ డౌన్‌లోడ్ అయ్యే మీడియా ఫైల్స్ (ఫొటోలు-వీడియోలు) క్వాలిటీని ఎంచుకునేందుకు అవకాశం ఉంటుంది. సెట్టింగ్స్‌కు వెళ్లి మీడియా ఫైల్‌ను స్టాండర్డ్ క్వాలిటీ.. లేదంటే హెచ్‌డీ క్వాలిటీలో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.. లేకపోతే ఆఫ్ చేసుకునే సౌలభ్యం యూజర్ల చేతుల్లోనే ఉండనున్నది. ఇప్పటి వరకు వాట్సాప్‌లో ఇలాంటి అవకాశం లేదు. ఈ ఆప్షన్ కోసం సెట్టింగ్స్‌లోకి వెళ్లాలి. ఆ తర్వాత స్టోరేజ్ అండ్ డేటాలోకి వెళ్లి ఆటో డౌన్‌లోడ్ క్వాలిటీని సెట్ చేసుకోవాలి.ఆన్‌లైన్ ఫుడ్ బిజినెస్‌లోకి ర్యాపిడో.. తక్కువ కమీషన్లతో స్విగ్గీ, జొమాటోకు గట్టి పోటీ ఇచ్చేందుకు రెడీ..!స్టాండర్డ్ అండ్ హెచ్‌డీ ఆప్షన్స్ కనిపిస్తాయి. ఇందులో మీకు కావాల్సిన ఆప్షన్‌ను ఎంచుకోవాలి. స్టాండర్డ్ క్వాలిటీని ఎంపిక చేసుకుంటే ఎవరైనా మీకు పంపే ఫొటోలు, వీడియోల క్వాలిటీ తగ్గుతుంది. తద్వారా డేటాతో పాటు మొబైల్‌లో స్టోరేజ్ తక్కువగా ఉన్న సరిపోతుంది. హెచ్‌డీ ఆప్షన్‌ను ఎంపిక చేసుకుంటే డేటా వినియోగం పెరుగుతుంది. అదే సమయంలో మొబైల్‌లో ఎక్కువ స్టోరేజ్ ఆక్రమిస్తుంది. ఈ సెట్టింగ్స్‌ను స్టాండర్డ్‌గా సెట్ చేసిన సమయంలో వాట్సాప్ మీడియా ఫైల్స్‌ను డిఫాల్ట్‌గా డౌన్‌లోడ్ చేస్తుంది. అయితే, యూజర్లు అదే ఫైల్ హెచ్‌డీ వెర్షన్ యాప్‌లో వీక్షించి మాన్యువల్‌గా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**16 నుంచి ఆర్ఎఫ్‌సీఎల్‌లో యూరియా ఉత్పత్తి ?**

ఈ ఫీచర్ వాట్సాప్ ఇటీవలి డ్యూయల్ అప్‌లోడ్ ఫీచర్ ఆధారంగా తీసుకువచ్చింది. ఇందులో పంపిన వారు ఫొటో, వీడియోను పంపిన సమయంలో రెండు లక్షణాలు (స్టాండర్డ్, హెచ్‌డీ) సర్వర్‌కు అప్‌లోడ్ చేయబడుతాయి. కానీ రిసీవర్ తన సెట్టింగ్‌లలో యూజర్ ఎంచుకున్న క్వాలిటీ మేరకు డౌన్‌లోడ్ చేసుకుంటాడు. ప్రస్తుతం ఈ ఫీచర్ గూగుల్ ప్లే బీటా ప్రోగ్రామ్ కింద నమోదు చేసుకున్న కొంతమంది బీటా టెస్టర్‌లకు మాత్రమే అందుబాటులో ఉన్నది. రాబోయే రోజుల్లో ఈ ఫీచర్ యూజర్లు అందరికీ అందుబాటులోకి రానున్నది. మెటా ఏప్రిల్‌లో %ఐూా% వెర్షన్ కోసం ఇలాంటి ఫీచర్‌నే ప్రారంభించింది. కానీ, ఇప్పటివరకు యూజర్లందరికీ అందుబాటులోకి రాలేదు.

## ఒడుదుడుకుల్లోనూ లాభాలొచ్చాయ్..



స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు వారాంతం ట్రేడింగ్‌లో ఆద్యంతం తీవ్ర ఊగిసలాటలకు లోనైనప్పటికీ, చివర్లో బ్యాంకింగ్ సహా ఇతర బ్లూచిప్ షేర్లలో కొనుగోళ్లతో లాభాల్లో ముగిశాయి.

**193 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్**

స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు వారాంతం ట్రేడింగ్‌లో ఆద్యంతం తీవ్ర ఊగిసలాటలకు లోనైనప్పటికీ, చివర్లో బ్యాంకింగ్ సహా ఇతర బ్లూచిప్ షేర్లలో కొనుగోళ్లతో లాభాల్లో ముగిశాయి. శుక్రవారం ట్రేడింగ్ ముగిసేసరికి సెన్సెక్స్ 193.42 పాయింట్ల వృద్ధితో 83,432.89 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 83,477.86 వద్ద గరిష్ఠాన్ని, 83,015.83 వద్ద కనిష్ఠ స్థాయిని నమోదు చేసిన సూచీ.. రోజంతా 462 పాయింట్ల శ్రేణిలో ఊగిసలాడింది. నిఫ్టీ విషయానికొస్తే, 55.70 పాయింట్ల లాభంతో 25,461 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 20 రాణించగా.. బజాజ్ ఫైనాన్స్ 1.60 శాతం పెరిగి సూచీ టాప్ గెయినర్‌గా నిలిచింది

## వచ్చే రెండేళ్లలోరూ.75 కోట్ల పెట్టుబడులు




వచ్చే రెండేళ్లలో తెలంగాణలో రూ.75 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు పీవీఆర్ ఐనాక్స్ ప్రకటించింది. హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): వచ్చే రెండేళ్లలో తెలంగాణలో రూ.75 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు పీవీఆర్ ఐనాక్స్ ప్రకటించింది. శుక్రవారం నాడిక్కడ హఫీజ్‌పేట్‌లో సరికొత్త 4 స్క్రీన్స్ మల్టీప్లెక్స్ థియేటర్‌ను ప్రారంభించిన సందర్భంగా కంపెనీ సీఓఓ రోహన్ సాబ్లే మాట్లాడుతూ.. కార్యకలాపాల విస్తరణలో భాగంగా రానున్న రెండేళ్లలో ప్రతిపాదిత పెట్టుబడులతో మరో ఐదు మల్టీప్లెక్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ మల్టీప్లెక్స్‌తో 20 కొత్త స్క్రీన్స్ అందుబాటులోకి రానున్నాయన్నారు. అంతేకాకుండా కొత్తగా 400 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. దీంతో తెలంగాణలో మొత్తం ఉద్యోగాల సంఖ్య 1,700కు చేరుకుంటుందని చెప్పారు. ప్రస్తుతం దక్షిణాది రీజియన్‌లో పీవీఆర్ ఐనాక్స్ 565 స్క్రీన్స్‌ను నిర్వహిస్తుండగా అందులో 106 స్క్రీన్స్ హైదరాబాద్‌లోనే ఉన్నాయన్నారు.

## ఫినిక్స్ ట్రైటాన్‌లో అర్థ గ్లోబల్ రూ.700 కోట్ల పెట్టుబడులు

ARTHA
GLOBAL

హైదరాబాద్‌లోని ఫినిక్స్ ట్రైటాన్ కమర్షియల్ రియల్టీ ప్రాజెక్ట్‌లో రూ.700 కోట్ల పెట్టుబడులు పెట్టినట్లు అర్థ గ్లోబల్ ఆపర్చునిటీస్ ఫండ్ వెల్లడించింది.

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): హైదరాబాద్‌లోని ఫినిక్స్ ట్రైటాన్ కమర్షియల్ రియల్టీ ప్రాజెక్ట్‌లో రూ.700 కోట్ల పెట్టుబడులు పెట్టినట్లు అర్థ గ్లోబల్ ఆపర్చునిటీస్ ఫండ్ వెల్లడించింది. ఫినిక్స్ ఈ నిధులను ప్రాజెక్ట్ పూర్తి చేయటానికి వినియోగించనుంది. గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీ కేంద్రంగా పని చేస్తున్న రూ.5,000 కోట్ల కేటగిరీ 3 ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ (ఏఐఎఫ్) అయిన అర్థ గ్లోబల్ దేశంలో పెట్టిన తొలి పెట్టుబడి ఇదిహైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో 3.15 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న 28 లక్షల చదరపు అడుగుల ఈ ప్రాజెక్టుకు నాలుగేళ్ల కాలపరిమితి గల నాన్ కన్వర్టిబుల్ డిబెంచర్ల (ఎన్‌సీడీ) రూపంలో ఈ నిధులు అందించింది. నేరుగా ప్రాజెక్టు అమ్మకాలతో అనుసంధానమైన వేరియబుల్ రిటర్న్ నమూనాలో ఈ పెట్టుబడి ఉంటుంది. దీనివల్ల డెవలపర్‌పై నగదుపరమైన ఒత్తిడులుండవు. ఇన్వెస్టర్లకు కూడా ఆకర్షణీయమైన రాబడి లభిస్తుందని అర్థ భారత్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ మేనేజింగ్ పార్ట్‌నర్ సచిన్ సావ్రికర్ అన్నారు.

## గృహ రుణాలపై బీవోబీ వడ్డీరేట్ల తగ్గింపు

Bank of Baroda

గృహ రుణాలు తీసుకునేవారికి ప్రభుత్వరంగ సంస్థ బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీ) శుభవార్తను అందించింది. గృహ రుణాలపై వడ్డీరేటును ఐదు బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో వడ్డీరేటు 7.45 శాతానికి దిగొచ్చింది. : గృహ రుణాలు తీసుకునేవారికి ప్రభుత్వరంగ సంస్థ బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీ) శుభవార్తను అందించింది. గృహ రుణాలపై వడ్డీరేటును ఐదు బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో వడ్డీరేటు 7.45 శాతానికి దిగొచ్చింది. నెల రోజులక్రితం 8 శాతం నుంచి 7.50 శాతానికి దించిన సంస్థ..ఈసారి మరో ఐదు బేసిస్‌పాయింట్లు కోత పెట్టినట్టు బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్ ముదలైర్ తెలిపారు.గృహ రుణాలు తీసుకునేవారికి ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు, దీంతోపాటు గృహ రుణాలపై ప్రాసెసింగ్ ఫీజును పూర్తిగా ఎత్తివేస్తున్నట్టు చెప్పారు. మరోవైపు గృహ రుణాలకోసం ధరఖాస్తు చేసుకునేవారు ఇక నుంచి ఆన్‌లైన్లో చేసుకోవచ్చునని సూచించింది.

## 143 గనుల మూసివేత



జాతీయంగా ఇప్పటి వరకు 143 మైనింగ్ ప్రాజెక్ట్‌లను మూసివేసినట్టు కేంద్రబొగ్గుశాఖ మంత్రి జీ కిషన్‌రెడ్డి ప్రకటించారు. జాతీయంగా ఇప్పటి వరకు 143 మైనింగ్ ప్రాజెక్ట్‌లను మూసివేసినట్టు కేంద్రబొగ్గుశాఖ మంత్రి జీ కిషన్‌రెడ్డి ప్రకటించారు. మైనింగ్ పూర్తయిన అనంతరం డీకోల్ అయ్యాయని, ఈ మైన్స్ అన్నింటిలోనూ గనుల మూసివేత తర్వాత అభివృద్ధిచేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన వరల్డ్ మైనింగ్ కాంగ్రెస్ సదస్సులో ఆయన ప్రసంగించారు. రాబోయే మూడేండ్లల్లో మైన్‌క్లోజర్ యాక్టివిటీస్ చేపడతామని పేర్కొన్నారు.ఎన్ఎఫ్‌టీడీసీతో సింగరేణి ఎంఓయూఅరుదైన భూ మూలకాల ఉత్పత్తి రంగంలో ప్రవేశించేందుకు సింగరేణి సంస్థ నాన్ ఫెర్రస్ మెటీరియల్స్ టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్(ఎన్ఎఫ్‌టీడీసీ)తో ఎంవోయూ కుదుర్చుకున్నది

